# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


**పంచాంగం - 17 సెప్టెంబర్ 2025 - బుధవారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - వర్ష ఋతువు
భాద్రపద మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:07
సూర్యాస్తమయం - సా. 6:13
తిథి - ఏకాదశి రా. 11:42 వరకు
తరువాత ద్వాదశి
సంస్కృత వారం - సౌమ్య వాసరః
నక్షత్రం - పునర్వసు ఉ. 6:23 వరకు
తరువాత పుష్యమి
యోగం - పరిఘ రా. 10:50 వరకు
కరణం - బవ మ. 12:00 వరకు, బవ మ. 12:00 వరకు
వర్జ్యం - మ. 2:28 నుండి సా. 4:04 వరకు
దుర్ముహూర్తం - ఉ. 11:46 నుండి మ. 12:34 వరకు
రాహుకాలం - మ. 12:10 నుండి మ. 1:41 వరకు
యమగండం - ఉ. 7:38 నుండి ఉ. 9:09 వరకు
గుళికాకాలం - ఉ. 10:39 నుండి మ. 12:10 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:31 నుండి తె. 5:19 వరకు
అమృత ఘడియలు - రా. 12:06 నుండి రా. 1:42 వరకు
అభిజిత్ ముహూర్తం - లేదు


సంపుటి: 2 సంచిక: 362 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ బుధవారం, సెప్టెంబర్ 17 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,



## మెట్రో సెక్యూరిటీ గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు 20మందికి నియామక పత్రాలు అందచేత




## డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది
# విదేశీయుల బహిష్కరణ


- మాదకద్రవ్యాల ముఠాలపై కేంద్ర ప్రభుత్వం భారీ చర్యలు
- ఎన్‌సీబీ నివేదిక ఆధారంగా కేంద్ర హోం శాఖ నిర్ణయం
- జాబితాలో బంగ్లాదేశ్, నైజీరియా, మయన్మార్ దేశీయులు
- కొత్త వలస చట్టం నిబంధనల ప్రకారం బహిష్కరణ ప్రక్రియ
- ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో డిటెన్షన్ కేంద్రాల్లో ఉన్న విదేశీయులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్ర మించింది. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సంబంధిత కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న సుమారు 16,000 మంది విదేశీ పౌరులను దేశం నుంచి బహిష్కరించేందుకు రంగం సిద్ధం చేసింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకు న్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మిగతాది 2లో...



## నేడు ప్రజాపాలన
# దినోత్సవం





### - పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సిఎం

**హైదరాబాద్,సెప్టెంబర్16:** తెలంగాణ విమోజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీ బుధవారం నాడు ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లా ఇంచార్జీ మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం సర్క్యులర్ మిగతా2లో...

## మందుల రీ-లేబులింగ్
# తప్పనిసరి కాదు

- మందుల రీ-లేబులింగ్‌పై ఫార్మా కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ఊరట
- మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** ఫార్మాస్యూటికల్ రంగానికి కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. కొన్ని వైద్య పరికరాలపై జీఎస్టీ రేట్లను ఇటీవల తగ్గించిన నేపథ్యంలో, మార్కెట్లో ఇప్పటికే ఉన్న మిగతా2లో...




## ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

### కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు తుమ్మల వినతి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వాలని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌ను కోరామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎరువుల విషయంలో రైతులకు వచ్చిన ఇబ్బందులను కూడా ప్రస్తావించాం. అధికంగా మిగతా2లో...

## బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

### 1xBet బెట్టింగ్ యాప్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసిన ఈడీ

- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పలకు సమన్లు
- నటుడు సోనూ సూద్‌ను కూడా విచారణకు పిలిచిన అధికారులు
- గతంలో శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను ప్రశ్నించిన ఈడీ




## కేంద్రం జీఎస్టీ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

- తెలంగాణలో జీఎస్టీ కమిటీని నియమించిన బీజేపీ..
- జీఎస్టీపై దృష్టి సారించిన తెలంగాణ బీజేపీ
- ఆరుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీ నియామకం
- కమిటీలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,
- ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబుకు చోటు




## రాజ్యాంగంపై బిజెపికి
# గౌరవం లేదు

### పాక్‌తో క్రికెట్ ఆడడంపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,సెప్టెంబర్16:** భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. మిగతా2లో...

## జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

- ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి
- ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన



**హైదరాబాద్,సెప్టెంబర్16:** జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో మిగతాది 2లో...

## సాంప్రదాయ యుద్ధాలకు కాలం చెల్లింది

### కొత్త సవాళ్లకు సిద్ధంగా ఉండండి

: సైన్యానికి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** సాంప్రదాయ యుద్ధ పద్ధతులకు కాలం చెల్లాయని, ఇకపై దేశం ఎదుర్కోబోయేది సమాచార, సైద్ధాంతిక, పర్యావరణ, జీవ సంబంధిత యుద్ధాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

మిగతా 2లో...

## సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

- మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి
- సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష
- రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన



TO-DAY TELANGANA తెలంగాణ

# కేంద్రం జీఎస్టీ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

## తెలంగాణలో జీఎస్టీ కమిటీని నియమించిన బీజేపీ..

**హైదరాబాద్,సెప్టెంబర్16:** తెలంగాణలో జీఎస్టీపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించేందుకు బీజేపీ నడుం బిగించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న జీఎస్టీ సంబంధిత నిర్ణయాలను క్షేత్రస్థాయికి బలంగా చేరవేసే లక్ష్యంతో ఆరుగురు సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందరరావు మంగళవారం ఈ కమిటీని ప్రకటించారు. ఈ కమిటీలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు సభ్యులుగా ఉన్నారు. వీరితో పాటు బొమ్మ జయశ్రీ, క్రాంతి కిరణ్, పోరెడ్డి కిశోర్ రెడ్డి, హనుమాండ్లు కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధానంలో ఎప్పటికప్పుడు చేస్తున్న మార్పులు, వాటి ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడమే ఈ కమిటీ యొక్క ప్రధాన విధి అని తెలుస్తోంది.

# డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది విదేశీయుల బహిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ భారీ బహిష్కరణ ప్రక్రియకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇటీవలి కాలంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపట్టిన అతిపెద్ద చర్యల్లో ఇది ఒకటిగా నిలవనుంది. డ్రగ్స్ స్మగ్లింగ్ నుంచి రవాణా వరకు వివిధ రకాల నేరారోపణలు ఎదుర్కొంటున్న విదేశీయులను గుర్తించి, వారి జాబితాను ఎన్‌సీబీ సిద్ధం చేసింది. ఈ జాబితాను ఇప్పటికే హోం మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత ఏజెన్సీలకు అందజేసినట్లు సమాచారం. బహిష్కరణకు గురికానున్న వారిలో బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, మయన్మార్, మలేషియా, ఘనా, నైజీరియా వంటి దేశాలకు చెందిన వారు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉన్న డిటెన్షన్ కేంద్రాల్లో అదుపులో ఉన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన వలస చట్టంలోని నిబంధనల ప్రకారం వీరిని వారి సొంత దేశాలకు పంపించే ప్రక్రియను చేపట్టనున్నారు.

# బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** అక్రమ బెట్టింగ్ యాప్ 1ఎక్స్‌బెట్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ప్రశ్నించిన అధికారులు.. తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, ప్రముఖ నటుడు సోనూ సూద్‌లకు సమన్లు జారీ చేశారు. ఈ నెలలోనే వారిని విచారించేందుకు ఈడీ సిద్ధమైంది. ఈడీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ నెల 22న రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూ సూద్ విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేసినందుకు గాను వారి ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాలపై అధికారులు ఆరా తీయనున్నారు. కాగా, ఈ కేసులో భాగంగా బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి మంగళవారం తమ పత్రాలను ఈడీ అధికారులకు సమర్పించారు. ఈ విషయంపై వారి తరఫు న్యాయవాది శశి కౌశిక్ మాట్లాడుతూ, "వారు సమర్పించినవి సాధారణ పత్రాలు మాత్రమే. అందులో ముఖ్యమైనవి ఏమీ లేవు. విచారణలో భాగంగా అధికారులు వారి కాంటాక్టులను ధృవీకరించుకుంటున్నారు. ఇది కేవలం దర్యాప్తులో ఒక సాధారణ ప్రక్రియ మాత్రమే" అని వివరించారు. 1ఎక్స్‌బెట్ బెట్టింగ్ యాప్ కార్యకలాపాల్లో భారీగా మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ ఆరోపణలు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ యాప్‌కు ప్రచారకర్తలుగా వ్యవహరించిన ప్రముఖులపై దృష్టి సారించింది. గతంలో భారత మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను కూడా ఈడీ అధికారులు గంటల తరబడి ప్రశ్నించారు. సైప్రస్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థపై ఇప్పటికే యూకే, అమెరికా, రష్యా, స్పెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో ఆర్థిక అవకతవకల ఆరోపణలతో నిషేధం అమల్లో ఉంది. గతేడాది సంచలనం సృష్టించిన 'మహాదేవ్ సట్టా యాప్' కుంభకోణం తరహాలోనే ఈ కేసులో కూడా పలువురు సెలబ్రిటీల ప్రమేయం బయటపడటం గమనార్హం.

# మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు 20మందికి నియామక పత్రాలు అందచేత

**హైదరాబాద్,సెప్టెంబర్16:** హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్లను తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ- గార్డులుగా నియమిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు. సెక్యూరిటీ- గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు.

# సాంప్రదాయ యుద్ధాలకు కాలం చెల్లింది

(మొదటి పేజీ తరువాయి)

ఈ సరికొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం కోల్‌కతాలో జరిగిన కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2025లో ఆయన ప్రసంగించారు. ప్రస్తుత కాలంలో యుద్ధాలు ఎప్పుడు, ఎలా మొదలవుతాయో ఊహించడం చాలా కష్టమని రాజ్‌నాథ్ అన్నారు. "యుద్ధం రెండు నెలలు జరగొచ్చు, ఏడాది లేదా ఐదేళ్లయినా కొనసాగవచ్చు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు మన సైనిక సామర్థ్యం సరిపడా ఉండేలా చూసుకోవాలి" అని ఆయన సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సంఘర్షణల నేపథ్యంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న సైన్యం యొక్క ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత అయిన 'సుదర్శన చక్ర' వ్యూహాన్ని నిర్మించేందుకు కమాండర్లు చొరవ తీసుకోవాలని రాజ్‌నాథ్ కోరారు. ఈ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు వాస్తవిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకు మధ్యకాలిక, పదేళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన 'జై' (జాయింట్‌నెస్, ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్) మంత్రం ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు. ఆత్మనిర్భరత అనేది కేవలం నినాదం కాదని, అది మన దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి అత్యంత కీలకమైన అవసరమని ఆయన పేర్కొన్నారు.

# మందుల రీ-లేబులింగ్ తప్పనిసరి కాదు

(మొదటి పేజీ తరువాయి)

మందుల ప్యాకెట్లపై కొత్త ధరల స్టిక్కర్లను తప్పనిసరిగా అంటించాలన్న నిబంధనను రద్దు చేసింది. సెప్టెంబర్ 22లోపు మార్కెట్లోకి విడుదలైన స్టాక్‌ను వెనక్కి పిలవడం లేదా రీ-లేబులింగ్ చేయడం తప్పనిసరి కాదని ఫార్మాస్యూటికల్స్ విభాగం స్పష్టం చేసింది.

ఈ నెల ప్రారంభంలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వైద్య పరికరాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. ఈ మార్పు నేపథ్యంలో, మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను రీ-లేబుల్ చేయడం ఆచరణ సాధ్యం కాదని, ఇది ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని ఫార్మా పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) ఒక కీలక ప్రకటన జారీ చేసింది. పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేకుండా, సవరించిన ధరలతో కూడిన జాబితాను కంపెనీలు జారీ చేస్తే సరిపోతుందని తెలిపింది. ఈ కొత్త ధరల జాబితాను డీలర్లు, రిటైలర్లతో పాటు రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్లకు, ప్రభుత్వానికి అందించాలని సూచించింది. రిటైలర్లు తమ వద్ద ఆ జాబితాను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించింది. దీనివల్ల మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఉండవని, రోగులకు మందుల కొరత ఏర్పడదని ప్రభుత్వం భావిస్తోంది.

మరిన్ని సంస్కరణలు అవసరం: ఏఐఎంఈడీ

జీఎస్టీలో మరిన్ని సంస్కరణలు చేపట్టాలని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మెడికల్ డివైస్ ఇండస్ట్రీ (ఏఐఎంఈడీ) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) రిఫండ్లలో ఉన్న పరిమితులు, ఇన్వర్టెడ్ డ్యూటీ సమస్యలను పరిష్కరించాలని కోరింది. సర్వీసులు, క్యాపిటల్ గూడ్స్‌పై చెల్లించిన ఐటీసీకి కూడా రిఫండ్ అనుమతించాలని, ఇన్‌పుట్స్‌పై ఒకే విధంగా 5 శాతం జీఎస్టీ విధించాలని సూచించింది.

ఏఐఎంఈడీ ఫోరమ్ కోఆర్డినేటర్ రాజీవ్ నాథ్ మాట్లాడుతూ, "ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో ఇన్‌పుట్స్‌పై చెల్లించిన జీఎస్టీకి పూర్తి రిఫండ్ ఇస్తున్నారు. దీనివల్ల వ్యాపారాలకు ఆర్థిక ఇబ్బందులు తప్పుతాయి. మన దేశంలోనూ ఇలాంటి సంస్కరణలు తీసుకువస్తేనే ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గుతాయి... 'మేక్ ఇన్ ఇండియా' బలోపేతం అవుతుంది" అని అభిప్రాయపడ్డారు.

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

## మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి - సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష

## రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన



**హైదరాబాద్,సెప్టెంబర్16:** పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జటిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# ప్రిజన్ డ్యూటీమీట్ విజేతలకు సిఎం అభినందనలు



**హైదరాబాద్,సెప్టెంబర్16:** 7వ ఆలిండియా ప్రిజన్ డ్యూటీ మీట్‌లో వివిధ పోటీలలో పతకాలు సాధించిన వారిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో జరిగిన పోటీలలో 133 పతకాల్లో 28 సాధించారు. ఇందులో 21 బంగారు, 4 రజతం, 3 కాంస్యంపతకాలను తెలంగాణ కైవసం చేసుకున్నది. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, జైళ్ల విభాగం డీజీ సౌమ్య మిశ్రా, ఐజీ మురళి బాబు, వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, ఎస్పీలు శివ కుమార్ గౌడ్, కళాసాగర్, డ్యూటీ- మీట్ పోటీ విజేతలు పాల్గొన్నారు.

# నేడు ప్రజాపాలన దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసింది. సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. పబ్లిక్ గార్డెన్ జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశం ఇస్తారు. డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనుండగా మంత్రులు వివేక్ మెదక్ జిల్లాలో, కొండా సురేఖ, వరంగల్‌లో, అడ్లూరి లక్ష్మణ్, కరీంనగర్‌లో, భద్రాద్రి కొత్తగూడెం తుమ్మల నాగేశ్వరరావు, మహబూబ్‌నగర్ జూపల్లి కృష్ణారావు, ములుగు సీతక్క, రంగారెడ్డిలో శ్రీధర్‌బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహ తదితరులు జెండా ఎగురేయనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తుండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తోంది.

## ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

దిగుమతులపై ఆధారపడినందున ఇబ్బందులు వస్తున్నాయి. రైతులను కాపాడే విషయంలో కొన్ని చర్చలు జరిగాయి. 1968లో చేసిన విత్తన చట్టానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన చట్టాన్ని ఆమోదించాలని కోరాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు దిగుమతి సుంకాలు పెంచాలని కోరాం.

# జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

(మొదటి పేజీ తరువాయి)

ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

# రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

(మొదటి పేజీ తరువాయి)

కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని విమర్శించారు. పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో మరణించిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యం అన్నారు.

TO-DAY TELANGANA News Channel
టుడే తెలంగాణ

# సెప్టెంబర్ 17ను
# తెలంగాణ విద్రోహ దినంగా పాటించండి

**- సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ నాయకులు.**

**- ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు**




**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** సెప్టెంబరు 17ను తెలంగాణ విద్రోహ దినంగా జరపాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్ లో పిడిఎస్యు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ నాడు తెలంగాణ మొత్తం నిజాం రాజుల పరిపాలనలో కొనసాగుతుండేదని, ప్రజలను అనేక రకాల పన్నుల రూపంలో పీడించే వారిని, వెట్టి చాకిరి దోపిడీ దౌర్జన్యం నిత్య కృత్యంగా కొనసాగుతుండేవని, వారికి తోడుగా గ్రామాలలో పటేలు, పట్వారిలు, దొరలు,భూస్వాములు ప్రజలను అనేక రకాలుగా హింసించే వారన్నారు. వెట్టిచాకిరితో విసిగి వేసారిన పీడిత ప్రజానీకం, ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో గొప్ప ప్రజా పోరాటాలు నిర్వహించారని అన్నారు. రజాకర్ల ఆగడాలను, భూస్వాముల దోపిడీ దౌర్జన్యాలను ఎదుర్కొనుట కోసం ఆనాడు గుతపల సంఘాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. గ్రామాలలో సంఘాల ద్వారా 3000 గ్రామాలలో ఎర్రజెండాలను ఎగురవేసి, గ్రామ స్వరాజ్యాలను ఏర్పరిచారన్నారు. 3000 మృతవీరుల త్యాగం ఫలితంతో లక్షలాది ఎకరాల భూస్వాముల భూములను ప్రజలు స్వాధీన పరుచుకొని సేద్యం చేసుకున్నారని అన్నారు. ఇది గమనించిన నాటి నెహ్రూ ప్రభుత్వం, పటేల్ నాయకత్వంలో సైన్యాలను పంపి, ప్రజలను తీవ్ర చిత్రహింసలకు గురిచేసి, వేనోబా బాబే అనే ఒక ద్రోహి సహకారంతో బూదాన ఉద్యమాన్ని ప్రచారం చేసి, ప్రజలను మభ్యపెట్టి, తెలంగాణను భారత ప్రభుత్వంలో కలుపుకున్నారని అన్నారు. ఈ విధంగా కమ్యూనిస్టు ఉద్యమకారులను చంపి, ప్రజలను ప్రలోభ పెట్టి, గ్రామ స్వరాజ్యాలను నాశనం చేశారు అన్నారు. ఈ చరిత్రను వక్రీకరిస్తూ, సాయుధ పోరాటం తో సంబంధం లేని బీజేపీ నాయకులు ఉత్సవాలు చేయడం సిగ్గు చేటు అన్నారు. అందుకే సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పాటిస్తూ, నల్లజెండాలతో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యు జిల్లా నాయకులు భీమనపల్లి ప్రకాష్, ఐతరాజు నవీన్, వంటికొమ్ము నగేష్,ఉత్తరాది నితిన్, పవన్,వివేక్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో జేబీఎం యూనివర్సల్ ఎలక్ట్రిక్ భరోసా



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** డ్రైవర్ల డిమాండ్లు అక్టోబర్ 30 లోగా నెరవేర్చుతాం ఆపరేషన్ మేనేజర్ వెంకట సురేష్ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జేబీఎం యూనివర్సల్ ఎలక్ట్రిక్ బస్సుల యాజమాన్యం డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి భరోసా కల్పిస్తున్నట్లు ఆపరేషన్ మేనేజర్ వెంకట సురేష్ తెలిపారు. డ్రైవర్లు కోరిన ఐడి కార్డులు, హెల్త్ కార్డులు, పిఎఫ్, బస్సు పాస్, అపాయింట్‌మెంట్ లెటర్లు, శాలరీ పేమెంట్ డేట్ వంటి సౌకర్యాలను అక్టోబర్ 30లోగా అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కొంతమంది జేబీఎం యూనివర్సల్ ఎలక్ట్రిక్ యాజమాన్యంపై కావాలని అవాస్తవా, ఆరోపణలు చేస్తూ యాజమాన్యంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఇది వాస్తవం కాదు జేబీఎం యూనివర్సల్ ఎలక్ట్రిక్ ఎల్లప్పుడూ డ్రైవర్లకు అండగా ఉంటదని ఇలాంటివి నమ్మకూడదని అన్నారుడ్రైవర్లకు ఎలాంటి సమస్యలు వచ్చినా యాజమాన్యం వెంటనే స్పందించి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. డ్రైవర్లు మా బలమైన ఆధారం, వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా చూసుకోవడం మా బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తోటి డ్రైవర్ సోదరులు పాల్గొని, ఏవైతే ఆరోపణలు ఉన్నాయో ఆ ఆరోపణలు తప్పని మీడియాకు తెలియజేశారు
డ్రైవర్స్ రిక్రూమెంట్ అధికారి రామారావు,పార్కింగ్ ఇన్‌చార్జ్ అడ్మిన్ సైమన్, పాల్గొన్నారు.

# రైతాంగానికి సరిపడా యూరియాను
# వెంటనే సరఫరా చేయాలి






**బ్లాక్ మార్కెట్లో యూరియా దందాను అరికట్టాలి.**

**యూరియా ను అందించలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగాలి.**

**- కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి**

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** రైతాంగానికి సరిపడా యూరియాను అందించాలని, బ్లాక్ మార్కెట్లో యూరియా దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద సీపీఐ(ఎం.ఎల్ ) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ జూన్ లో రావలసినటువంటి యూరియాను ఈరోజు వరకు కూడా కేంద్ర ప్రభుత్వం పంపించకపోవడం తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ అర్థమవుతుందని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వంపై యూరియా కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎలాంటి ఒత్తిడి తేవడం లేదని, దీనిని బట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై రైతాంగ సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు పడక మొదట్లో రైతులు ఇబ్బంది పడ్డారు. ఆ తర్వాత అధిక వర్షాలతోటి రైతాంగం తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. రైతాంగం అప్పులు చేసి కాపాడుకున్న పంటలకు గోటి చుట్టు పై రోకలి పోటు లాగా నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులను సరఫరా చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన చెందారు. తొలకరిలో విత్తులునాటి , చెమట చుక్కలతో మొక్కలు పెంచితే, ఆ మొక్కను ఏపుగా ఎదగడానికి యూరియా అవసరం ఉంది. కానీ ఈ నాటికి యూరియా సరిపడా అందించలేక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు. ఇదే అదునుగా భావించిన కొంతమంది దళారీలు యూరియాను బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారని, బ్లాక్ మార్కెట్ ను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమైనాయని ఆయన ఆరోపించారు. బ్లాక్ మార్కెట్లో యూరియా అమ్ముతున్న వారిపై నాన్బెయిలబుల్ వారంటూ జారీ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. తెలంగాణ రైతాంగం పై కేంద్ర ప్రభుత్వ సవతి తల్లి వైఖరి, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి రైతాంగానికి శాపంగా మారిందని ఆయన ఆవేదన చెందారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర వ్యవసాయ విధానాన్ని అమలు చేస్తూ, రైతాంగానికి సరిపడా యూరియాతోపాటుగా, అన్ని రకాల ఎరువులను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఎరువులు సరఫరా చేయకుండా ఇలాగే నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తే రాబోయే రోజులలో మా పార్టీ ఆధ్వర్యంలో అన్ని రకాల ప్రజాసంఘాలను ఐక్యం చేసి ఎక్కడికక్కడ ప్రభుత్వ వ్యవస్థను స్తంభింపజేసి ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పేర్ల నాగయ్య, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ వాసపల్లయ్య, సహాయ కార్యదర్శి చెరుకు ఎల్లయ్య,టియుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, జయమ్మ, రేష్మ, పావని, లక్ష్మి, అంజయ్య, మోహన్,కల్పన,రేణుక,రజాక్ పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 19 న చలో ఇందిరాపార్క్ లంబాడీల ఆత్మగౌరవ సభ!



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీ మరియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ గారి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 19 ఇందిరా పార్కులో హైదరాబాద్ లో జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభ విజయవంతం కోసం ప్రతి ఒక్కరు రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా రాజు నాయక్ ఈరోజు సూర్య పేట లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించం! లంబాడీలు రాజ్యాంగబద్ధంగా ఎస్టీలుగా గుర్తించబడ్డారు!లంబాడీల ఆత్మగౌరవ సభ కు వేలాదిగా తరలి రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా రాజు నాయక్ అన్నారు....

లంబాడీలు రాజ్యాంగబద్ధంగా ఎస్టీలుగా గుర్తించబడ్డారు! లంబాడీల ఆత్మగౌరవ సభ కు వేలాదిగా తరలి రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్ పిలుపు!ఎస్టీ నుండి లంబాడీలను తొలిగించడం ఎవడి తరం కాదు.!బ్రిటీష్,నిజాం కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడ్డారని చరిత్ర స్పష్టం చేస్తుంది!

సెప్టెంబర్ 19 ఇందిరాపార్క్, హైదరాబాద్ లో లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ సభ ను జయప్రదం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ పిలుపు మేరకు జనాలు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చెయ్యాలని భూక్యా రాజు నాయక్ కోరారు ఈ కార్యక్రమంలో భూక్య వెంకటేశ్ నాయక్ భూక్య నరేష్ నాయక్ హార్దిక్ నాయక్ భావిక్ నాయక్ కృష్ణ నాయక్ నాగు నాయక్ బాబు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు మరియు పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సు

**- ప్రజల భద్రత కోసమే మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం.**

**- ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ స్టిక్కర్.**

**- ప్రయాణించే మార్గంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎమర్జెన్సీ బటన్ నొక్కితే సంబంధిత పోలీస్ వారు అలర్ట్ఐ రక్షణ కల్పిస్తారు.**

**- దీనితో మహిళలకు విద్యార్థినులకు వృద్ధులకు మరింత భద్రత.**

**- ఆటోవాలాలు బాధ్యతగా ఉండాలి.**

**- ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండాలి.**

**- 400 మంది ఆటోవాలాలకు డ్రైవింగ్ లైసెన్స్ ఉచితంగా అందించిన ఆర్టిఏ పోలీస్ శాఖ.**

**- యువత విద్యార్థులు సైబర్ వారియర్స్ గా డ్రగ్స్ నిర్మూలన అంబాసిడర్ గా ఉండాలి.**

**.. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ .**







**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** ప్రజల రక్షణ మహిళల, విద్యార్థినిల రక్షణ, ప్రయాణ సమయంలో మెరుగైన భద్రత కల్పించడంలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మై ఆటో ఇస్ సేఫ్ అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఉన్న అన్ని ఆటోలకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ సర్టిఫైడ్ కాపీని అందించడం జరుగుతుందని, దీనిని ఆటోలో అట్టింపెట్టెలా చర్యలు తీసుకుంటున్నాం అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు తెలిపారు. ఆటోవాలా వేసూలుబాటులో భాగంగా 400 మంది డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందించడం జరిగినది అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రవి మహల్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం లో భాగంగా ఆటో కు క్యూఆర్ కోడ్ ఇవ్వడం, అలాగే డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ఆటో లకు, డ్రైవర్లకు క్యూఆర్ కోడ్ లు, ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందజేసి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని దీనిలో భాగంగానే అత్యంత రక్షణ వలయమైన మై ఆటో ఇస్ సేఫ్ అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ ను అందించామని దీని ద్వారా ఎవరైనా ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు అనుకోని ఇబ్బందులకు గురైనట్లయితే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ యొక్క స్థితిగతులను, ఎక్కడ ఉన్నారు అనే సమాచారాన్ని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు పోలీసు వారికి తెలియజేసే అవకాశం ఉందని దీని ద్వారా మీరు మరింత భద్రంగా ఉంటారు ఎస్పీ గారు ఈ సందర్భంగా తెలిపారు. క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి ఎమర్జెన్సీ బటన్ నొక్కినట్లయితే క్యూఆర్ కోడ్ ప్రొవైడర్ ద్వారా సంబంధిత పోలీసు వారికి సమాచారం చేరి పోలీస్ వారు అలర్ట్ అవుతారు మీకు రక్షణ కల్పిస్తారని అన్నారు. దీని ద్వారా మహిళలకు విద్యార్థినిలకు, బాలికలకు, వృద్ధులకు, పిల్లలకు చాలా ఉపయోగకరమైనదిగా, రక్షణగా ఉంటుందని తెలియజేశారు. ప్రయాణికులను చేరవేసే సమయంలో ఆటో డ్రైవర్లు బాధ్యతగా ఉండాలని వారిని సురక్షితంగా గమ్యానికి చేర్చాలని కోరారు. ఆటోలు నడుపుతున్న వారిలో విద్యావంతులు గ్రాడ్యుయేట్స్ ఉన్నారని సమాజాన్ని చైతన్య పరచడంలో మీ వంతుగా కృషి చేయాలని అన్నారు ప్రతిరోజు ఎంతోమంది ప్రజలను కలుస్తుంటారని అన్నారు. ఈ క్రమంలో ఎవరైనా అనుమానితులు, పాత నేరస్తులు, గంజాయి రవాణా చేసేవారు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు తారసపడినట్లయితే వెంటనే సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇచ్చి బాధ్యతగా ఉండాలని నేరాల నివారణలో కృషి చేయాలని, పోలిసుతో భాగస్వామ్యం కావాలని కోరారు. హాజరైన విద్యార్థులను, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు ప్రయాణించే సమయంలో ఈ క్యూఆర్ కోడ్ సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు. విద్యార్థులు దేశ భవిష్యత్తు అని భావితరాలని అన్నారు, ఆర్థిక వేత్త అయిన అమర్త్యసేన్ యువతను ఉద్దేశించి భారత దేశ భవిష్యత్తు, అభివృద్ధిలో యువతే ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలియజేశారు అని గుర్తు చేశారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి శక్తిని కోల్పోతున్నారని మాదకద్రవ్యాలకు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నా రవాణా చేస్తున్న వినియోగిస్తున్న అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు. విద్యార్థులు యువత సైబర్ వారియర్స్ గా పని చేయాలి డ్రిక్స్ నివారణ అంబాసిడర్స్ గా పని చేయాలి ప్రజలను సమాజంలో ఉన్న కిందివర్గాల వారిని వీటిపట్ల చైతన్యపరిచి వీటిని నిర్మూలించడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదు అని సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఎస్పీ గారు కోరారు. ఆటో డ్రైవర్ల సంక్షేమంలో భాగంగా సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం టౌన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం చాలా ఉపయోగవంతమైనదని వీరిని అభినందిస్తున్నానని ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, ఇన్చార్జి ఆర్టీవో రాజేందర్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మై ఆటో ఇస్ సేఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్, ఎస్సై సాయిరాం పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## నగరంలో ఏబీవీపీ విద్యార్థుల ఆందోళన హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత



హైదరాబాద్: నగరంలో ఏబీవీపీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. కలెక్టరేట్ కార్యాలయం ముందు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలంటూ నిరసన చేపట్టారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. రూ. 8500 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బారికేడ్లు నెట్టుకుంటూ.. కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు విద్యార్థులు యత్నించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు బలగాలు విద్యార్థులను అడ్డుకున్నారు. దీంతో నేతలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో ఏబీవీపీ నేతలను, విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేసి సైదాబాద్ పీఎస్‌కు తరలించారు.

## నగరంలో పలుచోట్ల ఏసీబీ సోదాలు




హైదరాబాద్, సెప్టెంబర్ 16: విద్యుత్ శాఖలో పలువురు ఉన్నతాధికారులపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రంగంలోకి దిగారు. అందులో భాగంగా హైదరాబాద్ మహానగరంలోని మణికొండలో ఏడీఈగా విధులు నిర్వహిస్తున్న అంబేద్కర్ నివాసం, ఆయన బంధువుల ని ఆయన కార్యాలయం లో సైతం సోదాలు చేపట్టారు.నగరంలోని మణికొండ, నార్సింగ్ డివిజన్లలో ఏడీగా అంబేద్కర్ విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే ఈ తనిఖీల్లో భాగంగా అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. మరోవైపు.. భారీగా వ్యవసాయ భూములు, స్థలాలతోపాటు భవనాలను అంబేద్కర్ కొనుగోలు చేసినట్లు సమాచారం.అయితే ఇలా కూడబెట్టిన ఆస్తులకు తన బంధువులను బినామీలుగా సదరు అధికారి అంబేద్కర్ ఉంచినట్లు ఏసీబీ అధికారులు కనుగొన్నారు. దాంతో అంబేద్కర్ అవినీతి ఆస్తుల చిట్టాను ఏసీబీ అధికారులు లెక్కిస్తున్నారు. అలాగే అంబేద్కర్‌కు హైదరాబాద్‌తో సహా పలు జిల్లాల్లో ఆస్తులు ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా ఏర్పడి ఈ సోదాలు చేపట్టారు. ప్రస్తుతం ఈ సోదాలు కొనసాగుతున్నాయి.

## ఏడీఈ అంబేద్కర్ బంధువు ఇంట్లో రూ. 2 కోట్ల నగదు సీజ్




హైదరాబాద్ : విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ నివాసంతో పాటు ఆయన బంధువుల ఇంట్లో కూడా ఏసీబీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. అయితే అంబేద్కర్ నివాసంతో పాటు బంధువుల ఇంట్లో లెక్కలేనంతా డబ్బు బయటపడుతుంది. ఆస్తులు కూడా భారీ స్థాయిలో వెలుగు చూస్తున్నాయి. అంబేద్కర్ బంధువు ఇంట్లో రూ. 2 కోట్ల నగదు పట్టుబడినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. భారీగా బంగారం కూడా పట్టుబడింది. ఈ బంగారం విలువను కూడా అధికారులు లెక్కిస్తున్నారు.రూ. 2 కోట్ల నగదును చూసి ఏసీబీ అధికారులు విస్తుపోయారు. అన్ని రూ. 500 నోట్ల కట్టలే ఉన్నాయి. రూ. 200 నోట్ల కట్టలు ఒకట్రెండు ఉన్నాయి. ఈ నగదును లెక్కపెట్టేందుకు నోట్ల లెక్కింపు యంత్రాల సహాయం తీసుకున్నారు అధికారులు. సాయంత్రంలోగా మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశం ఉంది.ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏడీఈ బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో అధికారులు మొత్తం 15 బృందాలుగా విడిపోయి గచ్చిబౌలి , మాదాపూర్ , హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లో పలుచోట్ల సోదాలు చేపట్టారు.ఈ క్రమంలో తనిఖీల్లో భాగంగా భారీ ఆస్తులు బయటపడుతున్నాయి. గచ్చిబౌలిలో ఖరీదైన భవనం గుర్తించినట్లుగా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ వెల్లడించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల వ్యవసాయ భూమిని అంబేద్కర్ కొనుగోలు చేశారని పేర్కొన్నారు. అక్కడే మరో వెయ్యి గజాల్లో వ్యవసాయ క్షేత్రం కూడా ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఆస్తులపై సోదాలు ముగిశాక మరిన్ని వివరాలు వెల్లడిస్తాం ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు.

## తినడానికి బియ్యం కూడా లేవు కన్నీరు పెట్టుకున్న మహిళా ఉద్యోగి



హైదరాబాద్ : వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వేతనాలు రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని కాంగ్రెస్ సర్కార్ తమపై దయ ఉంచి ఇప్పటికైనా పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వద్ద ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగి మాట్లాడుతూ కన్నీరు పెట్టుకున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని గార్ల నుంచి వచ్చాను. ఈసీజీ టెక్నిషీయన్‌గా పని చేస్తున్నాను. ఐదు నెలల నుంచి జీతాల్లేవు.. పిల్లలను ఎలా పోషించుకోవాలి.. మేం ఎలా బతకాలో అర్థం కావడం లేదు. ఫేస్ యాప్‌లో కూడా ప్రతి రోజు అటెండెన్స్ వేస్తున్నాం. అయినా కూడా జీతాలు ఇవ్వడం లేదు. కనీసం సెలవులు కూడా ఇవ్వడం లేదు. చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పిల్లల ఫీజులు కూడా కట్టలేని పరిస్థితి నెలకొంది. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే మమ్మల్ని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అంటూ హేళన చేస్తూ విలువ ఇవ్వడం లేదు. ఒక్క ఔట్ సోర్సింగ్ ఉద్యోగితో సంబంధం లేని పనులు చేయిస్తున్నారు. తినడానికి కూడా బియ్యం లేవు అంటూ ఆమె కన్నీరు పెట్టుకున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రోజుకో కొత్త ట్విస్ట్




హైదరాబాద్, సెప్టెంబర్ 16: ఉప ఎన్నిక సమీపిస్తున్న తరుణంలో జూబ్లీహిల్స్‌లో రాజకీయం రోజుకో కొత్త ట్విస్ట్ తెరపైకి వస్తోంది. తాజా ఈ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బరిలో దిగుతున్నట్లు తెలుస్తోంది. బీసీ నినాదానంతో ఆయన ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్నారని సమాచారం. అలాగే ఈ ఉప ఎన్నికల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సైతం పోటీ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. ఇక ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు నువ్వా నేనా అన్నట్లు బరిలోకి దిగేందుకు సన్నాహకాలు చేస్తున్నాయి.బీఆర్ఎస్ మళ్లీ జూబ్లీహిల్స్ స్థానాన్ని తామే కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ భార్య సునీతను బరిలోకి దింపేందుకు సన్నాహకాలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరోవైపు ఇప్పటికే ఈ నియోజకవర్గంలోని డివిజన్ నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. వరుసగా సమావేశమవుతూ.. వారికి దిశానిర్దేశం చేస్తున్నారు. అలాగే జనంలోకి వెళ్లి.. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలకు ఎలా మంగళం పాడిందో వివరించాలంటూ కేటీఆర్ ఇప్పటికే సోదాహరణగా వివరించారు.ఇంకోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రభావం త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికలపై పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. ఆ క్రమంలో నియోజకవర్గ నేతలు, పార్టీ నేతలతో ఆయన ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చేయాలని ఈ సందర్భంగా నేతలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదీకాక.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించలేదు.ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించాలంటూ సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారు. అందుకోసం ప్రణాళికులు సిద్ధం చేస్తున్నారు. ఇక కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సస్పెండ్ చేశారు. దీంతో ఆమె సైతం ఆ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో తెలంగాణ జాగృతి తరుపున ఆమె సైతం ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకపోలేదనే ఒక ప్రచారం సాగుతోంది.

# మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తు నాశనం చేయవద్దు



హైదరాబాద్: తమ పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని గ్రూప్–1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్–1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు హైదరాబాద్?లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. అసత్య ఆరోపణలతో గ్రూప్?–1 ర్యాంకర్లను మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు.ఆ ఆరోపణలను నిరూపించాలి : గ్రూప్–1 పరీక్షల వివాదాన్ని రాజకీయంగా వాడుకోవద్దని పలువురి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. కొందరు రాజకీయ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిని నిరూపించాలని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి, ఓ పూట తిని మరో పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా తమ పిల్లలను కష్టపడి చదివించామని, ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే చివరికి రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు తమపై నిందలు వేస్తున్నారని వాపోయారు. తమకు అంత స్థోమత లేదని, మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని వేడుకున్నారు.మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తు నాశనం చేయవద్దు: గ్రూప్?–1 ర్యాంకర్ల తల్లిదండ్రులు %"రాజకీయ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లకు ఉద్యోగాలు కొన్నామని మాపై నిందలు వేస్తున్నారు. ఫలితాలు వచ్చాక కొత్తగా ఈ తరహా రాజకీయం చేస్తున్నారు. నిందలు వేసి మమ్మల్ని తీవ్రమైన మనోవేదనకు గురిచేయొద్దు" –46వ ర్యాంకర్ తండ్రి ఆవేద అన్ని పార్టీల నేతలు సహకరించాలి : గ్రూప్?–1 పోస్టులు కొన్నామనే ప్రచారంతో తమ పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, ఉద్యోగాలు కొనుక్కున్నామన్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. నిందలు వేసి తమను మనోవేదనకు గురిచేయొద్దని, అన్ని పార్టీల నేతలు సహకరించి తమ బాధలు అర్థం చేసుకోవాలని సూచించారు. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలపాలని, తమ పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్–1 పరీక్షలు రాసి ర్యాంక్ సాధించారని చెప్పారు. హైకోర్టు తమకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు."అసలు ఉద్యోగం అమ్మింది ఎవరు? కొన్నది ఎవరు? వీటికి ఆధారాలు చూపించాలి. నా కుమారుడికి గతంలో సబ్?ఇన్స్?పెక్టర్? ఉద్యోగం వస్తే గ్రూప్–1 ఉద్యోగం కోసం చదివాడు. ఇప్పుడు ఇలా ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడమేంటి?"– 60వ ర్యాంకర్ మహేశ్ తండ్రి ఈనెల 9వ తేదీన గ్రూప్–1 పరీక్ష మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు సింగిల్? బెంచ్? తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. గ్రూప్–1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, హల్?టికెట్?, అభ్యర్థుల సంఖ్య పరంగా చూస్తే అవకతవకలు జరిగాయని భావించి వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారణ జరిపిన హైకోర్టు 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రూప్?–1 ర్యాంకర్ల తల్లిదండ్రులు హైదరాబాద్?లో మీడియా సమావేశం నిర్వహించారు."నా భర్త చనిపోతే ఓ పాఠశాలలో కేవలం రూ.10వేల జీతానికి పనిచేస్తున్నా. రూ.30 వేలను ఎప్పుడూ నా కళ్లతో చూడలేదు. రూ.3 కోట్లకు ఉద్యోగం కొన్నట్లు రుజువు చేస్తే నా మరణ శాసనం నేనే రాసుకుంటా. మా అబ్బాయికి అలాంటి ఉద్యోగం కూడా అవసరం లేదు" – 368వ ర్యాంకర్ తల్లి"ఎంతో కృషి, పట్టుదల, కసితో గ్రూప్–1లో ర్యాంక్ సాధిస్తే కొంతమంది స్వార్థపరులు రాజకీయం చేస్తున్నారు. ఓపిక, సహనంతో ఉంటున్నాం. ఇప్పుడు నాకు చాలా బాధగా ఉంది. రూ.3 కోట్లు కాదు రూ.30 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ ఎప్పుడు కూడా చూడలేదు. రాత్రి పగలు తేడా లేకుండా కూలి పనులు చేసుకుని చదివించుకున్నా"

# ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



హైదరాబాద్,సెప్టెంబరు16: హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్ల ను సెక్యూరిటీ గార్డులుగా నియమించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.ఆదర్శంగా నిలవాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# బీజేపీ భక్తులు సూడో జాతీయవాదులు: కేటీఆర్



హైదరాబాద్: బీజేపీ భక్తులు సూడో జాతీయవాదులు అని, కానీ బీఆర్ఎస్ మాత్రం నిఖార్సైన జాతీయవాద పార్టీ అని కేటీఆర్ అన్నారు. తమకు జాతీయవాదం అంటే ప్రతి భారతీయుడిని సమానంగా చూడడం అని, కులం.. మతం.. వర్గంతో బేధభావం లేకుండా ఉంటామన్నారు. జాతీయవాదానికి, అతివాద దేశభక్తి మధ్య ఉన్న తేడాను గమనించాలన్నారు. తన ట్వీట్‌లో జైహింద్ అని పేర్కొన్న కేటీఆర్ .. పెహల్గామ్ ఉగ్రదాడి బాధిత కుటుంబాల మనోవేదనకు చెందిన కొన్ని న్యూస్ క్లిప్‌లను ప్రజెంట్ చేశారు.బీజేపీ మద్దతుదారులు రాజ్యాంగాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించడం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్() అన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని అడ్డుకుంటూ సుప్రీంకోర్టు స్టే ఇవ్వడాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతం పలికిందని, కానీ బీఆర్ఎస్ వైఖరి పట్ల అసంతృప్తితో ఉన్న బీజేపీ భక్తులు .. అటు భారత రాజ్యాంగాన్ని పెహల్గామ్ ఉగ్రదాడి బాధిత కుటుంబాల మనోవేదనకు చెందిన కొన్ని న్యూస్ క్లిప్‌లను ప్రజెంట్ చేశారు.బీజేపీ మద్దతుదారులు కానీ, అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను కానీ గౌరవించడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఆయన ఈ కామెంట్ చేశారు.సిగ్గులేని రీతిలో బీజేపీ నేతలు కపటత్వాన్ని ప్రదర్శిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఆసియాకప్‌లో పాకిస్థాన్ తో భారత్ తలపడడాన్ని గుర్తు చేస్తూ పెహల్గామ్ ఉగ్రవాద బాధిత కుటుంబాలు తీవ్ర నిరసన వ్యక్తం చేసినా.. బీజేపీ మాత్రం ఏమాత్రం పట్టించుకోనట్లు వ్యవహరించిందని విమర్శించారు. పెహల్గామ్ దాడిలో 26 మంది అమాయ జరిగి అయిదు నెలలు కూడా పూర్తి కాలేదని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదానికి వాళ్లు బలయ్యారని, కానీ భారతీయ నేలపై ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేస్తున్న దేశంతో టీమిండియా పోటీపడడం పట్ల బీజేపీలో ఎటువంటి పశ్చా త్తాపం లేదని ఆయన అన్నారు. బాధిత కుటుంబాలు నిరసన వ్యక్తం చేసినా అమానవీయకర రీతిలో మోసం చేశారన్నారు.

# మూసీలో బట్టలు లేకుండా మహిళ డెడ్ బాడీ



హైదరాబాద్, సెప్టెంబర్ 16: తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కిస్మత్ పూర్‌లో దారుణ హత్య జరిగింది. 3 రోజుల క్రితం మహిళను హత్య చేసి మూసి నదిలో పడేశారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సంఘటనా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో.. మహిళ మృతదేహంగా గుర్తించారు. మహిళా ఒంటిపై దుస్తులు లేకపోవడంతో హత్య చేసినట్టుగా తెలుస్తుంది. ఈ హత్యకు గల కారణాలపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. అతి త్వరలోనే ఈ హత్యకు గల నిందితులను అరెస్టు చేస్తామని తెలిపారు.రాజేంద్రనగర్ కిస్మత్ పూర్‌లో మహిళ డెడ్ బాడీ కలకలం. గుర్తు తెలియని మహిళ లను హత్య చేసిన దుండగులు. అత్యాచారం చేసి ఆపై హత్య చేసినట్లు అనుమానం. మృత దేహంపై బట్టలు లేకపోవడంతో రేప్ అండ్ మర్డర్‌గా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు, క్లూస్ టీమ్ బృందాలు పలు ఆధారాలు స్వేకరిస్తున్నాయి. కిస్మత్ పూర్ బ్రిడ్జి కిందకి మహిళలను తీసుకొని వెళ్ళి అత్యాచారం చేసి ఆపై హత్య చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు.మూసీలో బట్టలు లేకుండా మహిళ డెడ్ బాడీ.. అంతు చిక్కని మిస్టరీగా మర్డర్ కేసు !రాజేంద్ర నగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపిన వివరాల ప్రకారం. .మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కిస్మత్ పురా డెడ్ బాడీని చూసి స్థానికులు సమాచారం అందించారు. వెంటనే ఘటనస్థలికి చేరుకున్నాం డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం తరలించాము. డెడ్ బాడీని మహిళా డెడ్ బాడీగా గుర్తించాం. ఎక్కడో హత్య చేసి కిస్మత్ పురలో పడవేసినట్టుగా అనుమానిస్తున్నాం. డెడ్ బాడీ కుళ్ళిన స్థితిలో ఉంది. హత్య జరిగి రెండు మూడు రోజులు అయి ఉండవచ్చు. మృతురాలి వయసు 25 నుంచి 30 సంవత్సరా లలోపు ఉంటుందని భావిస్తున్నాం. డెడ్ బాడీ దొరికిన ప్రాం తానికి సమీపంలో సీసీ కెమెరాలు ఉన్నాయి వెరిఫై చేస్తున్నాం. మహిళపై అత్యాచారం చేసి హత్య చేసినట్టు అనుమానిస్తున్నాం. స్టేషన్లో ఉన్న మిస్సింగ్ కేసులను పరిశీలిస్తున్నాం. సమీప పోలీస్ స్టేషన్లలో ఏవైనా మిస్సింగ్ కేసులు ఉన్నాయా అని కూడా విచారిస్తాం. ఘటనా స్థలంలో క్లూస్, అలానే ఫింగర్ ప్రింట్స్ సేకరిస్తున్నాం. మృతురాలు ఎవరు.. ఆమెను హత్య చేసింది అన్నది ఎవరు? అన్నది త్వరలోనే తేలుస్తామని వెల్లడించారు.రేప్ అండ్ మర్డర్..?మృత దేహంపై బట్టలు లేకపోవడంతో రేప్ అండ్ మర్డర్‌గా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు, క్లూస్ టీమ్ బృందాలు పలు ఆధారాలు స్వేకరిస్తున్నాయి. కిస్మత్ పూర్ బ్రిడ్జి కిందకి మహిళలను తీసుకొని వెళ్ళి అత్యాచారం చేసి ఆపై హత్య చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు.. స్థానిక పరిసరాల్లో సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్నారు.

TO-DAY TELANGANA
టుడే తెలంగాణ

# ఇకపై యేటా డీఎస్సీ నియామకాలకు నోటిఫికేషన్ జారీ

**అమరావతి, సెప్టెంబర్ 16:** రాష్ట్రంలో కూటమి సర్కార్ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో మెగా డీఎస్సీని విజయవంతంగా నెరవేర్చింది. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించిన నియమక ప్రక్రియ ఎట్టకేలకు పూర్తయ్యింది. ఇందులో 15,941 పోస్టులు భర్తీకాగా.. 406 మిగులు పోస్టులు ఉన్నాయి. ఇందుకు సంబంధించి తుది మెరిట్ జాబితాను కూడా తాజాగా విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి ఈ జాబితాను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.తాజాగా దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. డీఎస్సీలో పోస్టులు పొందలేకపోయిన వారు నిరుత్సాహపడొద్దని, ఇచ్చిన హామీ ప్రకారం ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థులు పట్టుదలతో సిద్ధంకావాలని, అవకాశం తప్పకుండా వస్తుందని అన్నారు. ఇక తుది జాబితాలో చోటు సంపాదించుకున్న అభ్యర్థులకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. మీరంతా చిన్నారుల మేధస్సును తీర్చిదిద్దుతూ.. విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని, మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను ప్రతి తరగతి గదికీ చేర్చే



దిశగా ముందుకు సాగబోతున్నారని అన్నారు. డీఎస్సీని 150 రోజుల్లోనే విద్యాశాఖ విజయవంతంగా పూర్తి చేసిందని పేర్కొంటూ లోకేశ్ 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు.ఇక తాజా డీఎస్సీలో మిగిలిన 406 పోస్టుల్లో ఏయే జిల్లాల్లో ఎక్కడెక్కడ ఎన్ని చొప్పునఖాళీలు ఏర్పడ్డాయో కూడా సర్కార్ వెల్లడించింది. అనంతపురంలో 56 పోస్టులు, చిత్తూరులో 70, తూర్పు గోదావరిలో 4, గుంటూరులో 19, కడపలో 32, కృష్ణాలో 10, కర్నూల్లో 88, నెల్లూరులో16 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రకాశంలో 11, శ్రీకాకుళంలో 8, విశాఖపట్నంలో 5, విజయనగరంలో 5, పశ్చిమ గోదావరిలో 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జోన్ 1లో 5, జోన్2లో 17, జోన్3లో 14, జోన్4లో 19తో మ్నొత్తం 406 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను వచ్చే డీఎస్సీలో భర్తీ చేసే అవకాశం ఉంది.

# కిలో ఉల్లి మూడు రూపాయలేనా మీరు సాధించిన రికార్డు ఎవ్వరికీ సాధ్యం కాదుఏపీ సీఎం చంద్రబాబుపై జగన్ ఎద్దేవా

**అమరావతి:** ఉల్లి ధరల భారీ పతనం నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. పంటలకు ధరల పతనంలో మీరు సాధించిన రికార్డులు ఇంకెవ్వరికీ సాధ్యం కావని ఎద్దేవా చేశారు.కర్నూలులో కిలో ఉల్లి మూడు రూపాయలేనా! రూపాయిన్నరకే కిలో టమోటానా! ఇవేం ధరలు? రైతు అనేవాడు బతకొద్దా అని సీఎం చంద్రబాబుపై జగన్ మండిపడ్డారు. కొన్ని వారాలుగా రైతులు లబోదిబోమంటున్నా మీరు కనికరం కూడా చూపడంలేదు కదా? ఒక ముఖ్యమంత్రిగా ఉంటూ రైతులను ఆదుకోవడంలో ఇంత నిరక్ష్యం చూపుతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ప్రభుత్వం ఉండికూడా ఏం లాభమని ప్రశ్నించారు. ప్రజలు, రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోని ప్రభుత్వం ఉన్నా లేనట్టేకదా అని అన్నారు.క్వింటా ఉల్లిని రూ.1200కు కొనుగోలు చేస్తామంటూ మీరు ప్రకటనల మీద ప్రకటనలు చేశారు. కానీ తూతూమంత్రంగా చేసి, అదే కర్నూలు మార్కెట్లో వేలం వేయించారు. ఎవ్వరూ కొనడంలేదు, ఏమీ చేయలేమన్న అభిప్రాయాన్ని కలిగించడానికి మీరు చేసిన ప్రయత్నం కాదా ఇది అని చంద్రబాబును జగన్ నిలదీశారు. ఉల్లికి అసలు ధరే లేకపోతే ఇప్పుడు బిగ్ బాస్కెట్, ఇతరత్రా స్టోర్ లో ఆన్లైన్ లో



నెట్లోకి వెళ్లి చూస్తే స్టోర్‌లో కిలో రూ.29 నుంచి రూ.32కు ఎలా అమ్ముతున్నారని ప్రశ్నించారు. రైతు బజార్లో కూడా కిలో రూ.25లకు తక్కువ అమ్మడం లేదు కదా? మరి రైతులకు ఎందుకు ధర రావడం లేదని నిలదీశారు. ఇది మీ తప్పు కాదా చంద్రబాబుగారూ అని ప్రశ్నిం చారు.గారూ పంటలకు ధరల పతనంలో మీరు సాధించిన రికార్డులు ఇంకెవ్వరికీ సాధ్యం కావు. కర్నూలులో కిలో ఉల్లి మూడు రూపాయలేనా! రూపాయిన్నరకే కిలో టమోటానా! ఇవేం ధరలు? రైతు అనేవాడు బతకొద్దా? కొన్ని వారాలుగా రైతులు లబోదిబో మంటున్నా మీరు కనికరం కూడా చూపడంలేదు కదా? ఒక ముఖ్యమంత్రిగా ఉంటూ%ౌ%ఇంత జరుగుతున్నా రైతులను ఆదుకోవడానికి మీరు కనీసం దృష్టిపెట్టకపోడం అన్యాయమని మండిపడ్డారు. అటు టమోటా ధరలు కూడా దారుణంగా పడిపోయినా పట్టించుకోవడం లేదన్నారు. కొనేవారు లేక పంటలను రోడ్డుమీదే పారబోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు గారూ..తక్షణం రైతుల పంటలను కొనుగోలుచేసి వారికి అండగా నిలబడి మానవత్వాన్ని చూపాలని డిమాండ్ చేశారు.

# టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు: చైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల, సెప్టెంబర్ 16: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)పై తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ధార్మిక సంస్థ చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. ఇకపై అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వారిపై క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాలక మండలి సమావేశంలో తీర్మానం చేశామన్నారు.మంగళవారం టీటీడీ పాలక మండలి సమావేశమైంది. ఈ సమావేశం ముగిసిన అనంతరం చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల వేళ.. వాహన సేవను తిలకించెందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ పాలక మండలి నియమించిన తర్వాత జరుగుతున్న మొదటి బ్రహ్మోత్సవమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ ఏడాది ఈ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. సెప్టెంబర్ 24వ తేదీ సాయంత్రం సీఎం చంద్రబాబు నాయుడు వారికీ పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. అదే రోజు.. 2026 క్యాలెండరు, డైరీలను ఆయన ఆవిష్కరిస్తారని చెప్పారు. ఇక సెప్టెంబర్ 25వ తేదీ ఉదయం యాత్రి సముదాయాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని తెలిపారు.ఇక ఇస్రో సౌజన్యంతో క్రౌడ్



మేనేజ్‌మెంట్‌పై నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. అలాగే తిరుమలలో విద్యుత్, పుష్పాలంకరణను అత్యంత సుందరంగా చేపడుతున్నట్లు వివరించారు. గరుడ సేవ రోజు.. మూడు నుంచి నాలుగు లక్షల మంది భక్తులు తిరుమలకు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.ఈ బ్రహ్మోత్సవాలకు ఐదు వేల మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. బ్రహ్మోత్సవాలు జరిగే 10 రోజులు.. సిపార్సు లేఖలను అనుమతించబోమ న్నారు. ఆ రోజుల్లో ఈ లేఖలను రద్దు చేశామని చెప్పారు. దాదాపు 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్‌గా పెట్టుకున్నామన్నారు. తిరుపతిలో అదనం గా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు ఎల్ఈడి స్క్రీన్‌లను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జరిగే బ్రహ్మోత్సవాలకు కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేస్తున్నామ న్నారు.ఇక శ్రీవారి మెట్టు దారిలో 24 గంటలు భక్తులను అనుమతిస్తామని స్పష్టం చేశారు. ముంబాయికీ చెందిన వారితో శ్రీవారి బ్రహ్మో త్సవాలను చిత్రికరిస్తామన్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో కర్ణాటకలో 7ఎకరాల్లో శ్రీవారి ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. అనంతవరంలోని శ్రీవారి ఆలయంలో రూ. 7.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు దళిత వాడల్లో రూ. 10 నుంచి రూ. 20 లక్షల నిధులతో 1000 ఆలయాలు నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయడు వెల్లడించారు.

# పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే ఊరుకునేది లేదు

**విజయవాడ:** టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు పచ్చి మోసగాళ్ళని, కాబట్టే ప్రజలు వారిని 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శలు గుప్పించారు. అమరావతి, విజయవాడపై పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పేర్ని నాని, తన భార్య పేరు మీద బియ్యం నొక్కేసారని, రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు దేవాలయాల భూమి ఆక్రమించుకొని దోపిడీ చేశారని మండిపడ్డారు. ఈ విషయంపై పేర్ని నాని ఎందుకు మాట్లాడటం లేదని బుద్ధా వెంకన్న ప్రశ్నించారు.నీ మూడు సింహాలు ఎక్కడ?విజయవాడ ఉత్సవాల కోసం గొల్లపూడిలో స్థలం లీజుకు తీసుకున్నామని, అది అందరికీ తెలిసిన విషయమేనని టీడీపీ నేత బుద్ధా వెంకన్న స్పష్టం చేశారు. వెల్లంపల్లి శ్రీనివాస్‌ను ఎద్దేవా చేస్తూ 'నీ మూడు సింహాలు ఎక్కడ?.. నీ జాతకం రెడ్ బుక్‌లో రాసి ఉంది' అని విరుచుకుపడ్డారు. దేవినేని అవినాష్ కబ్జాల జాతకం అందరికీ



తెలిసిన విషయమేనని ఆయన వ్యాఖ్యానించారు. కుట్రలు చేస్తున్నారుఈ ఉత్సవాలను చెడగొట్టేం దుకే దేవినేని అవినాష్, పేర్ని నాని, వెల్లంపల్లి శ్రీను కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయాలను అడ్డంపెట్టుకొని పేర్ని నాని దోచుకున్నారని, పార్టీ నేతలతో కలిసి ఉత్సవాలపై విషయం చిమ్ముతున్నారని బుద్ద వెంకన్న మండిపడ్డారు.స్ట్రాంగ్ వార్నింగ్ అమరావతి రాజధానిపై వైసీపీ నేతలు రోజుకో మాట మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. అమరావతి, గుంటూరు, విజయవాడ కలిపి రాజధాని చేస్తున్నామన్నారు. ఇకపై 30 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. అమరావతి, విజయవాడపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు ఊరుకోరని బుద్ధా వెంకన్న వైసీపీ నేతలను హెచ్చరించారు.

# శాసన మండలి చైర్మన్ తరఫు న్యాయవాదికి హైకోర్టు షాక్

**అమరావతి, సెప్టెంబర్ 16:** ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ రాజీనామా ఆమోదించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో శాసన మండలి చైర్మన్ తరఫు న్యాయవాదికి మంగళవారం ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలంటే అందుకు ఖర్చుల కింద రూ.10 చెల్లించాలంటూ సదరు న్యాయవాదిని ఈ కేసు విచారిస్తున్న జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం 5 గంటల లోపు లీగల్ సర్వీస్ అథారిటీకి ఈ నగదు చెల్లింపులు జరగాలంటూ శాసన మండలి చైర్మన్ తరఫు న్యాయవాదికి స్పష్టం చేశారు ఇంతకీ ఏం జరిగిందంటే. .జయమంగళవెంకట రమణ..తొలుత టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ కొద్ది నెలలకు ఆయనకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి.. శాసన మండలికి పంపారు. అనంతరం తనకు విలువ ఇవ్వడం




లేదంటూ 2024, నవంబర్‌లో తన ఎమ్మెల్సీ పదవితోపాటు వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. ఆ లేఖను శాసన మండలి చైర్మన్ కె. మోషేన్ రాజుకు స్వయంగా అందజేశారు. కానీ ఆ లేఖను చైర్మన్ ఆమోదించ లేదు.ఈ నేపథ్యంలో తన రాజీమానా లేఖను ఆమోదించేలా శాసన మండలి చైర్మన్‌ను ఆదేశించాలంటూ జయమంగళ వెంకట రమణ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తమకు కొంత సమయం ఇవ్వాలంటూ శాసన మండలి చైర్మన్ తరఫు న్యాయవాది కోర్టుకు కోరారు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని.. మరింత సమయం అంటే ఎలా అంటూ జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. మరింత సమయం అంటే.. ఖర్చుల కింద రూ. 10 వేలు చెల్లించాలంటూ సదరు న్యాయమూర్తిని ఆదేశించారు. ఈ కేసు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

# అసత్య ప్రచారాలపై టీటీడీ కన్నెర్ర



**తిరుపతి:** వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి టీటీడీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ఇవాళ(మంగళవారం) మీడియాతో మాట్లాడారు. వైసీపీ సోషియల్ మీడియాలో కూడా టీటీడీపై నిరాధార వార్తలతో ఫేక్ ప్రచారం చేస్తూ బురద జల్లుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీపై అసత్య ప్రచారాలు చేసే వారీపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసే ఫేక్ ప్రచారాని భక్తులు నమ్మొద్దని సూచించారు. కరుణాకర్ రెడ్డి అసలు హిందూవే కాదని ఎంఎస్ రాజు ఘాటు వ్యాఖ్యలు చేశారు.కరుణాకర్ రెడ్డి తిరుమల రాజకీయ నిరుద్యోగి : భానుప్రకాష్ రెడ్డితిరుమల రాజకీయ నిరుద్యోగి భూమన కరుణాకర్ రెడ్డి నిత్యం టీటీడీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. తిరుమల పవిత్రత దెబ్బతినేలా ప్రతిరోజు అసత్యపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అలిపిరి వద్ద శిల్పకళ క్వార్టర్స్ ఉందని తెలిపారు. టీటీడీకి.. శిల్పకళ క్వార్టర్స్‌కు సంబంధం లేదని స్పష్టం చేశారు. బెంగుళూరుకు చెందిన భక్తుడు శనేశ్వర్ విగ్రహాని ఆర్డర్ ఇచ్చాడని గుర్తు చేశారు.చివరికీ ఆ భక్తుడు విగ్రహాని తీసుకోలేదని పేర్కొన్నారు. కరుణాకర్ రెడ్డికి మహావిష్ణువుకు.. శనేశ్వర్ విగ్రహానికీ తేడా తెలియ్యడం లేదని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో కూడా విగ్రహం అక్కడే ఉందని తెలిపారు. పథకం ప్రకారమే కరుణాకర్ రెడ్డి టీటీడీపై అసత్యపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి బోర్డు సమావేశంలో టీటీడీపై అసత్యపు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అసత్యపు ప్రచారం చేసిన కరుణాకర్ రెడ్డి.. భక్తులందరికీ క్షమాపణలు చెప్పాలని భాను ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఈ గూగుల్ యాప్ అస్సలు వాడకండి



**విజయవాడ:** ఓ గూగుల్ యాప్‌ను అస్సలు వాడొద్దంటూ విజయవాడ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఎన్టీఆర్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు ఈ మేరకు ఒక పోస్టర్‌ను సైతం విడుదల చేశారు. సదరు యాప్ లేదా లింక్స్ కానీ ఉపయోగించి ఫొటోలు, వీడియోలు షేర్ చేసి ఇబ్బందుల్లో పడొద్దంటూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.గూగుల్ జెమినీ ఇటీవల తీసుకొచ్చిన ఏఐ టూల్ 'నానో బనానా'. ఈ టూల్ ద్వారా చాలా మంది తమ ఫొటోలను, వీడియోలను షేర్ చేసి వాటిని కావాల్సిన నమూనాల్లో తయారు చేసుకోవచ్చు. ఈ టూల్ ద్వారా జనరేట్ చేసిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి. ఒకరిని చూసి మరొకరు ఈ ఏఐ టూల్ వాడి తమకు నచ్చిన ఫొటోలను, వీడియోలను షేర్ చేసి కొత్తగా జనరేట్ చేసుకుంటున్నారు. అయితే, ఇదే పేరుతో మోసాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు. నానో బనానా యాప్ అస్సలు వాడొద్దంటూ హెచ్చరికలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో నానో బనానా పేరుతో సైబర్ నేరగాళ్లు లింక్స్ షేర్ చేసి డబ్బు కాజేస్తున్నారని, అలాంటి లింక్స్, యాప్ లోకి వెళ్లి ఫొటోలు, వీడియోలు షేర్ చేయొద్దని హెచ్చరికలు జారీ చేశారు.ఈ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. అనుమానాస్పద లింకులు, గూగుల్ ప్లే స్టోర్ కాని ఇతర వనరుల నుంచి వచ్చిన యాప్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇన్‌స్టాల్ చేయొద్దని సూచిస్తున్నారు. ఇప్పటికే ఎవరైనా మోసపోయి ఉంటే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవచ్చు లేదా

# వైఎస్ వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం.



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** కాంగ్రెస్ మాజీ ఎంపీ, దివంగత నాయకుడు వైఎస్ వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఐ దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేయాలని సునీతకు సుప్రీం ధర్మాసనం సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. పిటిషన్ దాఖలు చేసిన ఎనిమిది వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం. మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ధర్మాసనం ఆదేశించింది. సీబీఐ తదుపరి దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టు నిర్ణయం వెలువడే వరకు అన్ని బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ వాయిదా వేసింది సుప్రీంకోర్టు.మంగళవారం నాడు వివేకానంద రెడ్డి హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కోర్టుకు సీబీఐ తెలిపింది. పిటిషనర్ ఈ కేసులో ఇంకా దర్యాప్తు చేయాలని కోరుతున్నారని.. అందుకు కోర్టు తగిన ఆదేశాలిస్తే తాము దర్యాప్తు కొనసాగిస్తామని సీబీఐ పేర్కొంది. సీబీఐ అభిప్రాయాన్ని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టుకు తెలిపారు.

# అలిపిరి పాదాల వద్ద పడేసిన శ్రీమహావిష్ణువు విగ్రహం



**తిరుమల:** పుణ్యక్షేత్రంలో ఘోర అపచారం జరిగిందని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. తిరుమల కొండకు భక్తులు కాలినడకన వెళ్లే అలిపిరి పాదాల వద్ద శ్రీమహావిష్ణువు విగ్రహాన్ని టీటీడీ నిర్లక్ష్యంగా పడేసిందని పేర్కొన్నారు. మలమూత్రాలు, మద్యం బాటిళ్ల సమీపంలో నిర్లక్ష్యంగా శ్రీ మహావిష్ణువు విగ్రహాన్ని పడేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.హైందవ ధర్మాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. ఈ విగ్రహాన్ని చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని తెలిపారు. హిందూ దేవుళ్ల విగ్రహాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అలిపిరి ఓల్డ్ చెక్ పాయింట్ కారు పార్కింగ్ వద్ద విగ్రహాన్ని నిర్లక్ష్యంగా పడేశారని మం డిపడ్డారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్, పాలకమండలి తక్షణమే రాజీనామా చ లని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించాలన్నారు. హిం దుత్వ సంఘాలు, మఠాధిపతులు మేల్కోవాలన్నారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోను రిలీజ్ చేశారు

# రాజకీయాల్లోకి సీఎం సిద్ధరామయ్య మనవడు

## – వరుణ నుంచి బరిలోకి ధవన్
## – పట్టుబడుతున్నఅభిమానులు



**బెంగళూరు:** రాజకీయాలలోకి వారసులు రావడం కొత్తేమి కాదు. అయితే వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా మాట్లాడే సీఎం సిద్ధరామయ్యమరో వారసుడు రాజకీయాలలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు చర్చలు జోరందుకున్నాయి. ఇప్పటికే సిద్ధరామయ్య కుమారుడు డాక్టర్ యతీంద్ర వరుణ నుంచి ఓసారి ఎమ్మెల్యేగా కొనసాగి, ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు. అయితే సీఎం మనవడు ధవన్ రాకేశ్‌రాజకీయాల్లోకి తీసుకొచ్చే ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది.సిద్ధరామయ్య రాజకీయ వారసుడిగా పెద్ద కుమారుడు రాకేశ్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని ప్రయత్నించారు. అయితే రాకేశ్ అకాలమరణం చెందిన విషయం తెలిసిందే. ఆ తర్వాతనే యతీంద్రను రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. సిద్ధరామయ్య మరోసారి పోటీ చేసే ఆలోచనలో లేనట్లు తెలుస్తోంది. గత ఎన్నికల వేళ వరుణ నియోజకవర్గంలో ఇవే చివరి ఎన్నికలని ప్రకటించారు. నామినేషన్ సమయంలోనూ ధవన్ రాజకీయాల్లోకి వస్తారని ప్రస్తావించిన విషయం కూడా ఉంది. మారుతున్న రాజకీయాలలో రిటైర్డు అయ్యేది లేదని ఇటీవలే ప్రకటించారు.ప్రస్తుతం ప్రాతినిథ్యం వహిస్తున్న వరుణ నుంచి మనవడు ధవన్‌ను పోటీ చేయించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. వరుణలో అంబేద్కర్ విగ్రహావిష్కరణలో రాకేశ్‌ను కాంగ్రెస్ నాయకులు స్మరించారు. ఇదే సందర్భంలోనే పలువురు నాయకులు ధవన్‌ను రాజకీయాలలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇలా ధవన్ రాజకీయ ప్రవేశానికి అడుగులు పడుతునట్లు తెలుస్తోంది. అదే జరిగితే మరో కుటుంబం నుంచి వారసుడు రాజకీయాల్లోకి ప్రవేశించే అవకాశం ఉంది.

# ఆపరేషన్ సింధూర్ దాడితో మసూద్ అజార్ కుటుంబం ముక్కలైంది



**ఇస్లామాబాద్:** పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత మిలిటరీ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్‌లో ఉన్న ఉగ్ర స్థావరాలను ఆ దాడితో ధ్వంసం చేశారు. అయితే ఆ భీకర దాడిలో ఉగ్రవాది మసూద్ అజార్‌కు చెందిన కుటుంబం ముక్కలైపోయిందని జైషే మొహమ్మద్ కమాండర్ మసూద్ ఇల్యాస్ కశ్మీరీ అంగీకరించాడు. బహవల్‌పూర్‌లో ఉన్న మసూద్ అజార్ ఇంటిని ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పేల్చి వేశారు.జైషే కమాండర్ మసూద్ ఇల్యాస్ కశ్మీరీ ప్రసంగిస్తున్న వీడియో ఒకటి ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. భారతీయ ఆర్మీ ఎలా తమ స్థావరంపై దాడి చేసిందన్న విషయాన్ని ఆ వీడియో ప్రసంగంలో అతను వెల్లడించాడు. ఉగ్రవాదం బాటలో ముందుకు వెళ్లామని, ఢిల్లీ.. కాబూల్.. కాందహార్‌లో పోరాడామని, ఈ దేశ సరిహద్దులను రక్షించుకున్నామని, సర్వస్వం త్యాగం చేశామన్నాడు.కానీ మే 7వ తేదీన భారత బలగాలు చేసిన దాడిలో మౌలానా మసూద్ అజార్ కుటుంబం ముక్కలైపోయిందని జైషే కమాండర్ కశ్మీరీ తన ప్రసంగంలో పేర్కొన్నాడు. ఉర్దూ భాషలో అతను మాట్లాడాడు. అతను ప్రసంగిస్తున్న సమయంలో అతని వెనుక గన్నుల పట్టుకుని సెక్యూర్టీ సిబ్బంది ఉన్నారు.పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సింధూర్ చేపట్టారు. పాక్‌లో ఉన్న జైషే మహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశారు. బహవ ల్‌పూర్, కోట్లి, మురిదికేతో పాటు మొత్తం 9 స్థావరాలను పేల్చి వేశారు. పాక్‌లో 12వ అతిపెద్ద నగరం బహవల్‌పూర్ . జైషే ఉగ్ర సంస్థ కార్యకలాపాలకు ఆ ప్రాంతం కీలకంగా నిలిచింది. లాహోర్‌కు 400 కిలోమీటర్ల దూరంలో ఆ పట్టణం ఉన్నది. జైషే ప్రధాన కార్యాలయం జామియా మజీద్ సుభాన్ అల్లా అక్క డే ఉన్నది. దీన్నే ఉస్మాన్ అలీ క్యాంపస్ అని కూడా పిలుస్తారు.

# ఉత్తరాఖండ్‌లో ముంచెత్తిన వరదలు- 8 మంది కార్మికులు మృతి!



**ఉత్తరాఖండ్** డెహ్రాదూన్‌లో మేఘవిస్ఫోటనం సంభవించింది. సహస్రధారలో పోటెత్తిన మెరుపువరదల్లో పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద, ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు, దుకాణాలు, హోటళ్లు దెబ్బతినగా, వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. సహాయకచర్యలు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, ప్రభావిత ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. విద్యాసంస్థలకు సెలవులు డెహ్రాదూన్‌లో విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. తపోవన్ ప్రాంతంలో నివాసాలు జలమయమయ్యాయి. వరదనీరు భారీగా చేరడంతో జిల్లాలోని తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. మాల్‌దేవతా ప్రాంతంలో ఓ వంతెన కొట్టుకుపోయింది. ముస్సోరీలో కూడా భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు.కార్మికుల మృతిప్రేమ్‌నగర్ ప్రాంతంలో మైనింగ్ పనులు చేస్తుండగా, అకస్మాత్తుగా వరద ప్రవాహం రావడంతో అందులో అనేక మంది కార్మికులు చిక్కుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ట్రక్కుపైన ఉన్న కార్మికులు ఒడ్డున ఉన్న ప్రజలను రక్షించమని వేడుకుంటున్నట్లు వీడియాలో కనిపిస్తుంది. కొన్ని సెకన్ల తర్వాత ట్రాలీని కొట్టుకుపోయి బోల్తా పడింది. దీంతో ఎనిమిది కార్మికులు చనిపోయినట్లు భావిస్తున్నారు అధికారులు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారునీట మునిగిన తపకేశ్వర్ ఆలయంఅదే సమయంలో భారీ వర్షాలకు తమ్సా ఉప్పొంగి ప్రవహించడంతో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన తపకేశ్వర్ మహాదేవ్ ఆలయం నీట మునిగింది. ఆలయ ప్రాంగణంలోకి నీరు ప్రవేశించి హనుమాన్ విగ్రహం వరకు చేరింది. అయినప్పటికీ గర్భగుడి సురక్షితంగా ఉందని ఆలయ పూజారి ఆచార్య బిపిన్ జోషి వెల్లడించారు. ఉదయం నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించిందని, ఆలయ ప్రాంగణం మొత్తం మునిగిపోయిందని అన్నారు."ఉదయం 5 గంటల నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించింది. ఆలయ ప్రాంగణం మొత్తం నీట మునిగిపోయింది. ఇలాంటి పరిస్థితి చాలా కాలంగా జరగలేదు. వివిధ ప్రదేశాలలో నష్టాలు సంభవించాయి. ఈ సమయంలో ప్రజలు నదుల దగ్గరకు వెళ్లకుండా ఉండాలి. ఆలయ గర్భగుడి సురక్షితంగా ఉంది. ఇప్పటివరకు ఎటువంటి మానవ నష్టం సంభవించలేదని సమాచారం" అని ఆయన అన్నారు.ధామికి మోదీ ఫోన్‌అయితే ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితిపై ఆరా తీయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆరా తీశారు. "ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులకు చాలా నష్టం జరిగింది. జీవనోపాధి దెబ్బతింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా నాతో మాట్లాడి అన్ని వివరాలను తీసుకున్నారు" అని ధామి తెలిపారు.ఈ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు ధామి తెలిపారు. దీంతో కృతజ్ఞతలు చెప్పారు. వారి మార్గదర్శకత్వం, మద్దతు రాష్ట్రంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిపాలనా యంత్రాంగం పూర్తిగా చురుగ్గా ఉందని, యుద్ధ ప్రాతిపదికన రక్షణ మరియు సహాయ కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలియజేశారు.వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ఏ బాధిత కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలని, సహాయ సామగ్రి, సురక్షితమైన ఆశ్రయం, ఆహారం, నీరు, వైద్య సౌకర్యాలు వెంటనే అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. "రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తుంది. పరిపాలన ఇప్పటికే హై అలర్ట్‌లో ఉంది. పోలీసులు, స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు" అని ధామి తెలిపారు.

# మలూర్ ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదు. కర్ణాటక హైకోర్టు సంచలన తీర్పు



**బెంగళూరు:** కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కేవై నంజేగౌడ కు హైకోర్టులో చుక్కెదురైంది. మలూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని కర్ణాటక హైకోర్టు మంగళవారంనాడు సంచలన తీర్పునిచ్చింది. తిరిగి ఓట్లు లెక్కించి నాలుగు వారాల్లోగా ఫలితం ప్రకటించాలని భారత ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది.గత అసెంబ్లీ ఎన్నికల్లో నంజేగౌడ గెలుపును బీజేపీ అభ్యర్థి కేఎస్ మంజునాథ్ గౌడ హైకోర్టులో సవాలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, ఫలితాన్ని రద్దు చేయాలని ఆయన కోర్టును కోరారు. జస్టిస్ ఆర్.దేవాదాస్ దీనిపై విచారణ జరిపి తాజా తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా వీడియో ఫుటేట్‌ను జాగ్రత్త చేశారా లేదా అనే విషయాన్ని ధ్రువీకరించాలని కోలార్ జిల్లా మాజీ ఎన్నికల అధికారి వెంకటరాజును కోర్టు ఆదేశించింది. ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను కోర్టుకు తప్పనిసరిగా సమర్పించాలని పేర్కొంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో నంజేగౌడ గెలుపును బీజేపీ అభ్యర్థి కేఎస్ మంజునాథ్ గౌడ హైకోర్టులో సవాలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియలో అవకతవకలు నష్టపోయిన ఏ మాత్రం వెసులుబాటు లేదని తెలిపారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో నూతన విత్తన చట్టాన్ని, అంగీకరించాలని సూచించారు. భారతదేశంలోనే ఎక్కువ ఎకరాల్లో పామాయిల్ సాగుచేసే రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని ట్యాక్స్‌ను పెంచి భారత రైతులకు ఆయిల్ ఫామ్ కేంద్రంలో అనేక స్కీంలు అమల్లోజరిగాయని, ఫలితాన్ని రద్దు చేయాలని ఆయన కోర్టును కోరారు.కాగా, సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని నంజేగౌడ తరఫు న్యాయవాది చేసిన విజ్ఞప్తిని హైకోర్టును అంగీకరించింది. అత్యున్నత న్యాయస్థానానికి అప్పీల్ చేసుకునేందుకు వీలుగా 30 రోజుల పాటు ప్రస్తుతం ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది.

# భారత్, అమెరికా వాణిజ్య చర్చలు సుంకాల ఒప్పందం



**అమెరికా :**భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం గురించి ఈరోజు మళ్లీ చర్చలు జరగనున్నాయి. ఈ సారి న్యూఢిల్లీలో మంగళ వారం రోజంతా దీనిపై చర్చ జరగనుంది. అమెరికా భారత వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకాలు విధించిన తర్వాత ఈ సమావేశం కీలకంగా మారింది.ఏం జరుగుతోంది?అమెరికా నుంచి బ్రెండన్ లించ్ ఈ చర్చలకు నాయకత్వం వహిస్తున్నారు. ఇతను సౌత్ ఆసియా, సెంట్రల్ ఆసియాలో 15 దేశాలతో అమెరికా వాణిజ్య విధానాలను చూసుకుంటారు. భారత్ తరఫున సీనియర్ కామర్స్ మినిస్ట్రీ అధికారి రాజేష్ అగర్వాల్ పాల్గొంటున్నారు. ఇవి ఆరో రౌండ్ చర్చలు కాదు, కానీ భారత్-అమెరికా మధ్య ఒప్పందం ఎలా కుదుర్చుకోవచ్చో చూడటానికి ఒక ముఖ్యమైన సమావేశమని అగర్వాల్ సోమవారం అన్నారు.గతంలో చర్చలుగతంలో ఇరు దేశాల మధ్య ఐదు రౌండ్‌ల చర్చలు జరిగాయి. ఆరో రౌండ్ ఆగస్ట్ 25-29 మధ్య జరగాల్సి ఉండగా, అమెరికా సుంకాల విధానం కారణంగా అది వాయిదా పడింది. అయితే ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్-అమెరికా వాణిజ్య సంబంధాల గురించి పాజిటివ్‌గా మాట్లాడారు. దీనికి ప్రధాని నరేంద్ర మోదీ కూడా పాజిటివ్ రెస్పాన్స్ ఇచ్చారు.మోదీ ఈ చర్చలు రెండు దేశాల మధ్య అపారమైన అవకాశాలను తెరవగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. గత కొన్ని వారాలుగా ట్రంప్ విధానాల వల్ల కొంత టెన్షన్ నడిచినా, ఇప్పుడు రిలేషన్స్ కాస్త స్మూత్ అవుతున్నాయి. ట్రంప్ రెండోసారి మోదీని పొగడటం, బాండింగ్‌ను స్ట్రాంగ్ చేయాలని చెప్పడం చూస్తే, రెండు దేశాలూ కీలక ఒప్పందం కోసం ఆసక్తిగా ఉన్నాయని అర్థమవుతోంది. ఎందుకు ఈ గొడవ?అమెరికా భారత్ నుంచి వచ్చే వస్తువులపై 50 శాతం సుంకాలు విధించింది. అందులో 25 శాతం సుంకం మనం రష్యా నుంచి కొనే చమురు వల్ల వచ్చింది. ఇది ప్రపంచంలోని ఇతర దేశాల్లో విధించిన అత్యధిక సుంకాల్లో ఒకటి. భారత్ ఈ చర్యను అన్యాయం, అసమంజసమని విమర్శించింది. రష్యా నుంచి చమురు కొనడం వెనుక మన దేశ ఆర్థిక ప్రయోజనాలు

# రాజకీయాల్లోకి ఎవరొచ్చినా వారికి డీఎంకే టార్గెట్




**చెన్నై:** కొత్తగా రాజకీయాల్లోకి ఎవరొచ్చినా ప్రజలకు తాము చేయబోయే సత్కార్యాలను గురించి చెప్పకుండా డీఎంకే(ని అదే పనిగా తిట్టడమే ఆనవాయితీగా మారిందని ఎంపీ కనిమొళి ఆవేదన వ్యక్తం చేశారు. డీఎంకే వ్యవస్థాపకుడు అన్నాదురై జయంతి సందర్భంగా కన్నియాకుమారి( రౌండ్‌ఠాణా జంక్షన్ వద్దనున్న విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళు లర్పించారు.ఆ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ప్రవేశం చేసేవారంతా డీఎంకేపై విమర్శలు చేస్తేనే తమ పార్టీకి గుర్తింపు లభిస్తుందని భావించడం పరిపాటిగా మారిందన్నారు. ఏడు దశబ్దాలకు పైగా ప్రజలతో మమేకమైన డీఎంకేని దూషించే అర్హత తమకు ఏ మాత్రం లేదని తెలిసి కూడా కొత్త పార్టీల నేతలు దూషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మనో తంగరాజ్, కన్నియాకుమారి మేయర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిమాచల్‌ను మరోసారి ముంచెత్తిన భారీ వర్షాలు




**హిమాచల్ ప్రదేశ్ :** మరోసారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాజధాని సిమ్లా, మండి సహా పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షానికి వరదలు సంభవించాయి. రాజధాని సిమ్లా, సమీప ప్రాంతాల్లో ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడ్డాయి. మండి జిల్లాలోని ఓ బస్ డిపోను వరద ముంచెత్తింది. ఈ వర్షాలకు ప్రధాన రహదారులు, కాలనీలు నీట మునిగాయి. అనేక ఇళ్లు నేలకూలాయి. జనజీవనం స్తంభించిపోయింది.మండిలో సోమవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో వర్షం ప్రారంభమైంది. తెల్లవారుజామున 1 గంట సమయానికి వర్షం తీవ్రత పెరిగింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు వచ్చి సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకున్నారు. సౌలి ఖాద్ నది పొంగిపొర్లుతోంది. ధరంపూర్ సబ్ డివిజన్‌లోని బస్ డిపో పూర్తిగా నీట మునిగింది. దీంతో అనేక బస్సులు నీట మునిగాయి. బస్టాండ్ సమీపంలో ఉన్న కార్లు, ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. అనేక ఇళ్లు నీట మునిగాయి. అప్రమత్తమైన అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటి వరకూ ఎలాంటి మరణాలూ సంభవించలేదని అధికారులు తెలిపారు.

# ప్రారంభించిన రెండేళ్లలోపే అయోధ్య విమానాశ్రయంలో లీకేజీ



**అయోధ్య :** దేశంలోని విమానాశ్రయాల్లో నాసిరకం నిర్మాణాలపై ఆందోళన వ్యక్తమవుతున్నాయి. గతేడాది వర్షాకాల సమయంలో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో ప్రమాదాలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. దేశ రాజధాని ఢిల్లీ ఎయిర్‌పోర్టుతో సహా బీజేపీ పాలిత రాష్ట్రాలైన మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్, గుజరాత్‌లోని రాజ్‌కోట్, యూపీలోని లక్నో విమాశ్రయాల్లో పైకప్పులు కూలడం, వర్షాలకు నీళ్ల లీకేజీ వంటి ఘటనలు జరిగాయి. తాజాగా అయోధ్య ఎయిర్‌పోర్ట్ లో కూడా నీరు లీకవుతోంది సోమవారం అయోధ్య లో భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి అయోధ్య అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ పైకప్పుల నుంచి నీరు లీకైంది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించి రెండేళ్లు కూడా కాకముందే సమస్య తలెత్తడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , యూపీ సీఎం యోగి కలల ప్రాజెక్టులో భాగమైన ఈ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మా ణానికి రూ.1,450 కోట్లు ఖర్చు చేశారు. దీన్ని 2023, డిసెంబర్ 30న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. అప్పట్లో దీన్ని అధునాతన సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించినట్లు తెలిపారు.ఇంత తక్కువ సమయంలో ఇంత మెరుగైన విమానాశ్రయం దేశంలో ఎక్కడా నిర్మించలేదని నిర్మాణ సంస్థలు కూడా పేర్కొన్నాయి. అయోధ్యకు వచ్చే ప్రయాణికులు, భక్తులు ఓ ప్రత్యేకమైన అనుభవాన్ని పొందుతారని కితాబిచ్చారు. అయితే, నిర్మాణం జరిగిన రెండేళ్ల లోనే ఇలా నీరు లీకవడం నిర్మాణ పనుల నాణ్యతపై ప్రశ్నలు వెల్లువెత్తున్నాయి. బీజేపీ ప్రభుత్వంపై విపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్రంలో పదేండ్ల మోదీ ప్రభుత్వ అవినీతి, నిర్లక్ష్యం వల్లే నాసిరకంగా మౌలిక సదుపాయాలు కూలిపోతున్నాయని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

# వామ్మో చావును దగ్గరి నుంచి చూసొచ్చిందిగా



**రాంచి :**ఉత్తరాది రాష్ట్రాల లో గత కొన్ని రోజులుగా ఎడతెరపిలేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాంతో వరదలు పోటెత్తి బీభత్సం సృష్టిస్తున్నాయి. జారండ్లో ఎడతెగని వర్షాలవల్ల లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రాజధాని రాంచి లో కూడా పలు ప్రాంతాల్లో వరదనీరు నిలిచింది. దాంతో ఓ గోడ బాగా నానిపోయి దారిపొంటి నడిచి వెళ్తున్న మహిళ పక్కనే కుప్పకూలింది. ఈ భయానక ఘటన నుంచి ఆమె తృటిలో తప్పించుకుంది.గోడ కూలిన ఆ భయంకరమైన ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ వీడియోలో ఏముందంటే.. రోడ్డుపై నీరు నిలువడంతో ఓ మహిళ రోడ్డుకు ఒకవైపు గోడను అనుకుని నడుచుకుంటూ వెళ్తోంది. సరిగ్గా అప్పుడే అవతలివైపు ఉన్న గోడ నానిపోయి ఒక్కసారిగా కుప్పకూలింది. సదరు మహిళ మరో రెండుమూడు అంగుళాలు కుడివైపునకు నడిచివుంటే ప్రాణాలు పోయేవే. రెప్పపాటులో ఆమె మృత్యువు తప్పించుకుంది. కింది వీడియోలో ఆ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ఉన్నాయి.

# ఆసియా కప్ మ్యాచ్‌లో భారత్ గెలవడం పక్కా

**• షోయబ్ అక్తర్ సంచలన వ్యాఖ్యలు**



దేశ మంతట కూడా భారత్, పాక్ ల మధ్య మ్యాచ్ కోసం నరాలు తెగె ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. అంతే కాకుండా ఆపరేషన్ సిందూర్ తర్వాత చిరకాల ప్రత్యర్థితో జరుగుతున్న మ్యాచ్ కావడంతో ఈ మ్యాచ్ కు మరింత హైవోల్టేజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే భారత్ లో దీనిపై పెద్ద రాజకీయా దుమారం చెలరేగుతుంది. పహల్గంలో మనదేశపౌరుల్ని మతం అడిగి మరీ చంపిన దాయాదికి పాక్ కు చెందిన వారితో మ్యాచ్ అవసరమా అంటూ కూడా అపోసిషన్ పార్టీలు మండిపడుతున్నాయి.ఆపరేషన్ సిందూర్ బాధితులు సైతం ఈ మ్యాచ్ పై తమ వ్యతిరేకతను చాటు తున్నారు. మరోవైపు దీనిపై భారత్ ఆడకుంటే.. పాయింట్స్ పాక్ కు వెళ్లిపోతాయని క్రీడల మంత్రి క్లారిటీ సైతం ఇచ్చారు. మరోవైపు పాక్ మాజీ బౌలర్ షోయబ్ అక్తర్ ఆసియాకప్ పై తన స్టైల్ లో కామెంట్లు చేస్తున్నాడు. ఇప్పటికే ఈమ్యాచ్ కోసం టికెట్లు అమ్ముడు పోలేదంటూ కూడా వస్తున్న ప్రచారంను కొట్టిపారేశారు. తాజాగా.. మరోసారి ఈ మ్యాచ్ లో భారత్ గెలవడం పక్కా అంటూ జోస్యం చెప్పారు. ఈ మ్యాచ్‌లో ఒక షోలో జరిగిన చర్చలో అక్తర్ పాల్గొన్నాడు. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టుపై ఒకవైపు ప్రశంసలు కురిపిస్తూనే పాకిస్తాన్‌కు వార్నింగ్ ఇచ్చాడు. భారత జట్టును పాకిస్తాన్‌ను అధిగమిస్తుందనే విషయం చాలా స్పష్టంగా కన్పిస్తుందన్నాడు. పాక్ ను ఘోరంగా ఓడించాలని చూస్తారు.. ఇది చాలా సులభమేనని వ్యాఖ్యానించాడు. టీమిండియా ఫైనల్‌లో పాక్‌తో కాకుండా ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడాలని చూస్తుందని అన్నాడు. విరాట్ కోహ్లిలేకపోవడం ఒక రకంగా పాక్ కు కలిసి వస్తుందని మిస్బా మరో వ్యాఖ్యత మాట్లాడగా.. దీన్ని అక్తర్ ఖండించాడు. భారత్ కనుక మొదట్లో వికెట్లు కొల్పోతే.. పాక్ కు విజయ అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లే అని అక్తర్ అన్నాడు. అంతే కాకుండా.. భారత మిడిలార్డర్ ఎంతో బలంగా ఉందో చెప్పాడు.



# నిన్ను నగ్నంగా చూడాలని ఎవరూ అనుకోరు

**• ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జేసన్ గిల్లెస్పి**

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హెడెన్ ఇటీవల ఇచ్చిన స్టేట్‌మెంట్ క్రీడావర్గాల్లో హాట్ టాపిక్ అయ్యింది. 2025 యాషెస్ సిరీస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ సెంచరీ బాదకపోతే మెల్‌బోర్న్ మైదానంలో నగ్నంగా నడుస్తానంటూ హాట్ కామెంట్స్ చేశాడు. హెడెన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యాయి. అయితే దీనిపై తన మాజీ సహచర ఆటగాడు జేసన్ గిల్లెస్పి స్పందించాడు. తాజాగా ఓ స్పోర్ట్స్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న గిల్లెస్పి, హెడెన్ బోల్డ్ స్టేట్‌మెంట్‌ను ప్రస్తావించాడు. దీనిపై ఆతడు ఫన్నీగా రియాక్ట్ అయ్యాడు. హెడెన్ మైదానంలో నగ్నంగా నడవాలని ఎవరూ కోరుకోవడం లేదని అన్నాడు. అలాగే గతంలో హెడెన్ తనతో చేసిన ఛాలెంజ్‌ను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. బంగ్లాదేశ్‌లో బంగ్లా జట్టుపై టెస్టు మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసినప్పుడు కూడా హెడెన్ ఇలాంటి వ్యాఖ్యలే చేశాడని గుర్తుచేశాడు. “గతంలో బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంలో డబుల్ సెంచరీ బాదినప్పుడు కూడా హెడెన్ నాతో ఇలాగే ఛాలెంజ్ చేశాడు. నేను 70 – 80 స్కోర్ వద్ద ఉన్నప్పుడు, ‘నువ్వు సెంచరీ లేదా డబుల్ సెంచరీ బాదితే నేను నగ్నంగా తిరుగుతా’ అని అన్నాడు. దీనికి నేను ‘ఓకే, కానీ మనం ఇప్పుడు ముస్లిం దేశంలో ఉన్నామని నువ్వు గుర్తుంచుకో. అలాంటివి ఇక్కడ వర్కౌట్ అవ్వవు’ అని అతడికి చెప్పాను. నిజంగా చెప్పాలంటే, హెడెన్ నిన్ను బట్టలు లేకుండా చూడాలని ఎవరూ అనుకోవడం లేదు” అని గిల్లెస్పి ఓ పాడ్‌కాస్ట్‌లో తెలిపాడు.కాగా, గిల్లెస్పి ఈ పాడ్‌కాస్ట్‌లో ప్రస్తావించిన మ్యాచ్ 2006లో చిట్టగాంగ్ వేదికగా జరిగింది. ఈ మ్యాచ్‌లో నెం 3 స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన గిల్లెస్పి 425 బంతుల్లో 201 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌ను ఆసీస్ 80 పరుగులు, ఒక ఇన్నింగ్స్ తేడాతో దక్కించుకుంది. క్రికెట్‌లో యాషెస్ సిరీస్ అత్యంత ప్రతిష్ఠాత్మక టెస్టు సిరీస్. ఇందులో ఆస్ట్రేలియా– ఇంగ్లాండ్ జట్లు ఐదు టెస్టు మ్యాచ్‌ల్లో తలపడుతాయి. 2025 ఎడిషన్ సిరీస్ ఈ నవంబర్ 21న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు ఆస్ట్రేలియా వేదిక కానుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మ్యాథ్యూ హేడెన్ హాట్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. ఈ సిరీస్‌లో రూట్ సెంచరీ బాదకపోతే తాను మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో నగ్నంగా నడుస్తానని రీసెంట్‌గా ఓ స్పోర్ట్స్ పాడ్‌కాస్ట్‌లో అన్నాడు. దీనిపై హెడెన్ కుమార్తె కూడా స్పందించింది. తన తండ్రి హాట్ కామెంట్ చేయడంతో, రూట్ సెంచరీ నమోదు చేయాలంటూ ఇంగ్లాండ్ బ్యాటర్‌కు రిక్వెస్ట్ చేసింది.కాగా, ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ ప్రస్తుతం టెస్టు ఫార్మాట్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. కానీ, ఆస్ట్రేలియా గడ్డపై రూట్ గణాంకాలు గొప్పగా ఏమీ లేవు. ఇప్పటివరకు ఆసీస్‌లో 14 టెస్టులు ఆడితే 35.68 సగటుతో 892 పరుగులే చేశాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. కానీ ఒక్క శతకం లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో ఆసీస్ మాజీ క్రికెటర్ హేడెన్, రూట్‌పై ఒత్తిడి పెంచేలా ఈ ఛాలెంజ్ విసిరాడు.



# టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్




టీమిండియా జెర్సీ కొత్త స్పాన్సర్ పై ఉత్కంఠ వీడింది. భారత క్రికెట్ జట్టు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ బీసీసీఐ తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం 2027 వరకు కొనసాగుతుంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు సంబంధించిన ప్లాట్‌ఫారమ్‌లపై ఆంక్షల కారణంగా, డ్రీమ్11తో కాంట్రాక్టును బీసీసీఐ మధ్యలోనే రద్దు చేసుకుంది. అనంతరం భారత్ ఎలాంటి స్పాన్సర్ లేకుండానే ఆసియా కప్ ఆడేందుకు వెళ్లడం తెలిసిందే. ఈ క్రమంలో భారత జట్టుకు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ డీల్ కుదుర్చుకుంది. కొత్త ఒప్పందం ప్రకారం అపోలో టైర్స్ ఒక్కో మ్యాచ్‌కు బీసీసీఐ క్రికెట్ బోర్డుకు 4.5 కోట్లు చెల్లిస్తుంది, ఇది డ్రీమ్11 గతంలో అందించిన 4 కోట్లను మించిపోయింది. గత డీల్ కంటే ఇప్పుడు ఒక్క మ్యాచ్ ద్వారా రూ.50 లక్షలు అధికంగా బీసీసీకి లాభం చేకూరనుంది. భారత్ బిజీగా అంతర్జాతీయ షెడ్యూల్‌ను కలిగి ఉండటంతో, ఈ ఒప్పందం టైర్ల దిగ్గజానికి భారీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును ఇస్తుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందం భారత క్రికెట్‌లో అత్యంత విలువైన స్పాన్సర్‌షిప్ ఒప్పందాలలో ఒకటిగా పరిగణిస్తారు. సెప్టెంబర్ 16న స్పాన్సర్‌షిప్ బిడ్డింగ్ నిర్వహించారు. ఇక్కడ అపోలో టైర్స్ ఈ ఒప్పందాన్ని పొందడానికి ఇతర పోటీదారులను అధిగమించింది. ఇతర బలమైన పోటీదారులలో కాన్వా, జెకె టైర్ ఉన్నాయి. అయితే బిర్లా ఆప్టస్ పెయింట్స్ ప్రారంభంలో ఆసక్తి చూపించినా, చివరకు అధికారిక బిడ్‌ను దాఖలు చేయలేకపోయింది.డ్రీమ్11 వివాదం తర్వాత, బీసీసీఐ ఈసారి మరింత జాగ్రత్తగా వ్యవహరించింది. బెట్టింగ్, జూదం, క్రిప్టోకరెన్సీ, ఆన్‌లైన్ గేమింగ్, పొగాకులకు సంబంధించిన కంపెనీలు పాల్గొనడాన్ని బీసీసీఐ నిషేధించింది. అదనంగా, ఇప్పటికే స్పోర్ట్‌వేర్, బ్యాంకింగ్, నాన్-ఆల్కహాలిక్ పానీయాలు, బీమా, అభిమానులు, వినియోగదారుల మన్నికైన వస్తువుల వంటి విభాగాలలో భాగస్వామ్యం కలిగి ఉన్న సంస్థలను ఈ ప్రక్రియ నుండి మినహాయించారు.స్పాన్సర్‌షిప్ బిడ్‌ల కోసం బీసీసీఐ 2 స్పష్టమైన విభాగాలలో ఆంక్షలు విధించింది. ఒకటి నిషేధిత బ్రాండ్ కేటగిరీలు, బ్లాక్ చేసిన బ్రాండ్ కేటగిరీలు.నిషేధిత కేటగిరీలలో ఏ పరిస్థితుల్లోనూ పాల్గొనకూడని కొన్ని పరిశ్రమలు ఉన్నాయి. ఇవి ఆల్కహాల్ ఆధారిత ఉత్పత్తులు, బెట్టింగ్, జూదం సర్వీసెస్, క్రిప్టోకరెన్సీ వెంచర్లు, ఆన్‌లైన్ మనీ గేమింగ్ లేదా ఆన్‌లైన్ గేమింగ్ చట్టం 2025 కింద నిషేధిత కార్యకలాపాలు, పొగాకు ఉత్పత్తులు, ప్రజల నైతికతకు అభ్యంతరకరమైన బ్రాండ్‌లు (అంటే వయోజన కంటెంట్) ఉన్నాయి.. బ్లాక్ చేసిన కేటగిరీలలో భారత క్రికెట్ జట్టు ఇప్పటికే భాగస్వామ్యం కలిగి ఉన్న రంగాలు ఉన్నాయి. అంటే ప్రస్తుత స్పాన్సర్ కాకపోతే ఈ పరిశ్రమల నుండి కొత్త బిడ్డర్‌లను అంగీకరించడం లేదు. ఇందులో అథ్లెజర్, స్పోర్ట్‌వేర్ (అడిడాస్), బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, నాన్-ఆల్కహాలిక్ కోల్డ్ బెవరేజెస్ , ఫ్యాన్లు, మిక్సర్‌ల

# హాంకాంగ్‌ను చిత్తు చేసిన లంక

ఆసియాకప్ లో గత ఎడిషన్ రన్నరప్ శ్రీలంక జోరు కొనసాగిస్తోంది. వరుసగా రెండో విజయాన్ని సాధించి, టోర్నీలో సూపర్-4కి మరింత చేరువైంది. సోమవారం దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో హాంకాంగ్ పై 4 వికెట్లతో కాస్త చెమటోడ్చి విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 149 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ నిజఖత్ ఖాన్ సూపర్బ్ ఫిఫ్టీ (38 బంతుల్లో 52 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో దుష్మంత చమీరకు రెండు వికెట్లు దక్కాయి. ఛేజింగ్ ను లంక.. 18.5 ఓవర్లలో 6 వికెట్లకు 153 పరుగులు చేసి, పూర్తి చేసింది. ఓపెనర్ పతుమ్ నిసాంక అద్భుత అర్ధ సెంచరీ (44 బంతుల్లో 68, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) తో సత్తాచాటి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో యాసిమ్ ముర్తుజా కు రెండు వికెట్లు దక్కాయి. ఈ ఫలితంతో మూడు మ్యాచ్ ల్లోనూ ఓడిన హాంకాంగ్ టోర్నీ నుంచి ఔట్ అయింది. గ్రూప్-బిలో సూపర్-4కి చేరేందుకు లంక, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ లకు



చాన్స్ ఉంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ మంచి బ్యాటింగ్ పనితీరును ప్రదర్శించింది. ముఖ్యంగా ఓపెనర్లు జీషాన్ అలీ (23), అన్షీ రాత్ (48) చక్కని పునాది వేశారు. వీరిద్దరూ తొలి వికెట్ కు 41 పరుగులు జోడించారు. ఆ తర్వాత నిజఖత్ అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. లంక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని, 36 బంతుల్లోనే ఫిఫ్టీ బాదాడు. అన్షీ కూడా వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదడంతో స్కోరు బోర్డు వేగంగానే కదిలింది. అయితే కీలక దశలో లంక బౌలర్లు వికెట్లు తీయడంతో హాంకాంగ్ భారీ స్కోరు చేయలేక పోయింది. పసికూన హాంకాంగ్ పై ఓ మాదిరి ఛేజ్ చేయడానికి లంక తడబడింది. ఆరు వికెట్లను కోల్పోయి, టార్గెట్ ను ఛేదించింది. ఆరంభంలోనే కుశాల్ మెండిస్ (11), కమిల్ మిషారా (19) ఔటైనా, కుశాల్ పెరీరా (20)తో చక్కని భాగస్వామ్యం నెలకొల్పాడు. గ్రౌండ్ కు నలువైపులా బౌండరీలు బాదుతూ, వేగంగా పరుగులు సాధించాడు. ఈక్రమంలో 35 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుని, ఔటయ్యాడు. ఈ దశలో వెంటవెంటనే వికెట్లు కోల్పోయినా, దసున్ షణక (6 నాటౌట్), వనిందు హసరంగా (20 నాటౌట్) కలిసి జట్టును విజయతీరాలకు చేర్చారు. వీరిద్దరూ వేగంగా ఆడి ఏడో వికెట్ కు కీలకమైన 26 పరుగులు జోడించి, జట్టును ఒడ్డున పడేశారు. నిసాంకకు ప్లేయర్ ఆఫ్ దమ్యాచ్ అవార్డు దక్కింది. మంగళవారం ఆఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఆఫ్ఘాన్ గెలిచినట్లయితే లంకతోపాటు ఆఫ్ఘాన్ జట్టు కూడా సూపర్-4కి చేరుకుంటుంది. ఒకవేళ బంగ్లా గెలిస్తే, లంక-ఆఫ్గానిస్థాన్ మ్యాచ్ ఫలితం తేలే వరకు ఆగాల్సి ఉంటుంది.

# ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా ఎదగనున్న స్మృతి మంధానా



ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నమెంట్‌కు ముందు భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధానా సంచలనం సృష్టించింది. ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నెంబర్ 1 బ్యాట్స్‌మెన్‌గా నిలిచింది. ఈ ర్యాంక్‌లో ఆమె ఇంగ్లాండ్ స్టార్ ప్లేయర్ నాట్ సీవర్‌ను వెనక్కి నెట్టింది. ఇప్పుడు నాట్ సీవర్ రెండో స్థానానికి పడిపోయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఈ ర్యాంకింగ్స్‌లో మంధానా తప్ప మరే భారతీయ బ్యాట్స్‌మెన్ టాప్ 10లో లేదు.ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో స్మృతి మంధానా అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో ఆమె 58 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్ కారణంగా ఆమెకు 7 రేటింగ్ పాయింట్లు లభించాయి. దీంతో ఆమె నాట్ సీవర్‌ను అధిగమించి 4 పాయింట్ల ఆధిక్యంతో అగ్రస్థానంలో నిలిచింది.స్మృతి మంధానా ప్రపంచ నెంబర్ 1 బ్యాట్స్‌మెన్‌గా నిలవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో 2019లో కూడా ఆమె ఈ ఘనత సాధించింది. ఇప్పుడు మహిళల వన్డే వరల్డ్ కప్‌కు ముందు ఆమె ఈ ర్యాంక్ సాధించడం ఆమె ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుంది. స్మృతి మంధానా ఆత్మవిశ్వాసంతో ఆడితే, అది మొత్తం జట్టుకు గొప్ప ప్రోత్సాహం ఇస్తుంది.ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధానా మాత్రమే టాప్ 10లో ఉన్నప్పటికీ, ఇతర భారతీయ ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌లో కూడా మార్పులు వచ్చాయి. స్మృతి మంధానాతో కలిసి ఓపెనింగ్ చేసే ప్రతీకా రావల్ ర్యాంకింగ్‌లో 4 స్థానాలు ఎగబాకింది. హర్లీన్ డియోల్ ర్యాంకింగ్‌లో 5 స్థానాలు ఎగబాకి ప్రతీకా రావల్ కంటే ఒక స్థానం వెనుక, 43వ స్థానంలో ఉంది. ఐసీసీ మహిళల వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ మాత్రమే టాప్ 10లో ఉంది. ఆమె 3 స్థానాలు దిగజారినప్పటికీ, 7వ స్థానంలో కొనసాగుతోంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ తన నాలుగో స్థానాన్ని నిలబెట్టుకుంది.

# పాకిస్థాన్‌కు ఉన్న పరువు కూడా పోయింది



పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌పై భారత క్రికెట్ దిగ్గజం సౌరవ్ గంగూలీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ తన గౌరవాన్ని కోల్పోయిందని తెలిపాడు. ఆ జట్టులో నాణ్యత లోపించిందని, భారత్‌కు కనీసం పోటీ కూడా ఇవ్వలేదని అభిప్రాయ పడ్డాడు.

ఆసియాకప్ 2025 టోర్నీలో పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేసింది. గత ఆదివారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను 7 వికెట్లతో భారత్ ఓడించింది. ఈ మ్యాచ్‌పై తాజాగా ఓ వార్తా సంస్థతో మాట్లాడిన గంగూలీ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్, పాక్ మ్యాచ్‌ను 15 ఓవర్లు మాత్రమే చూశానని, ఆ తర్వాత ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ వీక్షించానని చెప్పాడు. ‘పాకిస్థాన్ జట్టు ఏ దశలోనూ కనీస పోటీ ఇవ్వలేదు. అసలు ఆ జట్టులో నాణ్యమైన ఆటగాళ్లే లేరు. టీమిండియా మాత్రం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజాలు లేకుండానే టోర్నీలో రాణిస్తోంది. ఆసియా కప్ 2025లో టీమిండియా.. పాకిస్థాన్‌తో పాటు మిగతా అన్ని జట్ల కంటే కూడా భారత్ ఎంతో ముందంజలో ఉంది. భారత్ ఎప్పుడూ అత్యుత్తమ జట్టే. ఈ మ్యాచ్ ఫలితం చూసి నేనేం ఆశ్చర్యపోలేదు. వాస్తవానికి ఈ మ్యాచ్‌ను నేను తొలి 15 ఓవర్లు మాత్రమే చేశాను. ఆ తర్వాత ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ చూశాను. భారత్, పాక్ మ్యాచ్‌లు అంటే గతంలో మాది ఉత్కంఠగా సాగడం లేదు. భారత్‌కు పాకిస్థాన్ కనీస పోటీ ఇవ్వడం లేదు. మ్యాచ్‌లన్నీ ఏకపక్షంగా సాగుతున్నాయి. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌ల కంటే, భారత్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, శ్రీలంక మ్యాచ్‌లు ఆసక్తిగా ఉంటున్నాయి.

# ‘కిష్కింధపురి’పై మెగాస్టార్ ప్రశంసలు..



యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన చిత్రం ‘కిష్కింధపురి’. ఇటీవల థియేటర్లలో విడుదలై పాజిటివ్ టాక్‌తో ప్రదర్శితమవుతున్న ఈ సినిమాకు మెగాస్టార్ చిరంజీవి నుంచి అద్భుతమైన ప్రశంసలు అందాయి. ఈ చిత్రంపై తన అభిప్రాయాలను పంచుకుంటూ ఆయన విడుదల చేసిన ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, “‘కిష్కింధపురి’ సినిమా నాకు నిజంగా బాగా నచ్చింది. ఇది కేవలం సాధారణ హారర్ థ్రిల్లర్ మాత్రమే కాదు. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి ఎంచుకున్న సైకలాజికల్ యాంగిల్ చాలా కొత్తగా, ఆసక్తికరంగా అనిపించింది” అని కొనియాడారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటన ఎంతో బాగుందని, అనుపమ పరమేశ్వరన్ కూడా తన పాత్రకు పూర్తి న్యాయం చేసిందని మెచ్చుకున్నారు. సినిమా సాంకేతిక అంశాల గురించి కూడా చిరంజీవి ప్రత్యేకంగా ప్రస్తావించారు. “చైతన్ భరద్వాజ్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు మంచి ఎనర్జీ ఇచ్చాయి. టెక్నికల్ వర్క్ సినిమా స్థాయిని మరింత పెంచింది. నా తదుపరి చిత్రం ‘శివ శంకర వరప్రసాద్ గారు’కు నిర్మాతలుగా ఉన్న సాహు గారపాటి ఈ సినిమాకు మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉంది” అని తెలిపారు. ఇలాంటి ఒక కొత్త ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని, థియేటర్లలో చూసి ఈ చిత్రాన్ని ప్రోత్సహించాలని ఆయన ప్రేక్షకులను కోరారు. ప్రస్తుతం మంచి స్పందనతో నడుస్తున్న ‘కిష్కింధపురి’ చిత్రానికి మెగాస్టార్ ప్రశంసలు తోడవడంతో రాబోయే రోజుల్లో బాక్సాఫీస్ వద్ద వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# బ్లాక్ బస్టర్ తరువాత కనిపించని బ్యూటీ!



హీరోయిన్ అంటే గ్లామరస్ గానే ఉండాలి .. పాటలకి ముందే రావాలి .. పాటల్లో మాత్రమే కనిపించాలి అనే రోజులు పోయాయి. ఇప్పుడు చాలామంది హీరోయిన్స్ నటన ప్రధానమైన పాత్రలను మాత్రమే ఒప్పుకుంటూ వెళుతున్నారు. అలాంటి హీరోయిన్స్ లో సాయిపల్లవి .. నిత్యామీనన్ .. ఆ తరువాత స్థానంలో ఐశ్వర్య రాజేశ్ కనిపిస్తుంది. కోలీవుడ్ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతూ, తెలుగు తెరపై చోటు సంపాదించుకున్న కథానాయిక ఆమె.

ఐశ్వర్య రాజేశ్ గతంలో కొన్ని తెలుగు సినిమాలు చేసింది. అయితే తెలుగులో ఆమె నేరుగా చేసిన సినిమాలకంటే కూడా, తమిళం నుంచి ఓటీటీకి వచ్చిన అనువాదాలు ఇక్కడి ప్రేక్షకులకు మరింత చేరువ చేశాయి. ఆ జాబితాలో డ్రైవర్ జమున .. గ్రేట్ ఇండియన్ కిచెన్ .. సొపన సుందరి .. ఫర్హానా వంటి సినిమాలు కనిపిస్తాయి. ఈ సినిమాలలోని ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె అభిమానులుగా మారిపోయారు. అలాంటి ఐశ్వర్య రాజేశ్ కి ఈ ఏడాది ఆరంభంలోనే ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాతో బ్లాక్ బస్టర్ పడింది. ఈ సినిమాలో ఆమె పాత్రకి కూడా మంచి పేరు వచ్చింది. ఈ సినిమా తరువాత ఐశ్వర్య రాజేశ్ ఇక్కడ వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్లడం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ అలాంటి వాతావరణమేమీ కనిపించడం లేదు. కన్నడ ఇండస్ట్రీలోకి అడుగుపెడుతుండటం .. తమిళంలో బిజీగా ఉండటమే అందుకు కారణమా? లేదంటే సరైన కథలు రాకపోవడమా? అనేదే ఆమె అభిమానులకు అర్థం కావడం లేదు.



# సైలెంట్ గా పని కానిచ్చేస్తున్న తారక్

ఎన్నో ఆశలు పెట్టుకుని బాలీవుడ్ ఎంట్రీ ఇస్తూ ఎన్టీఆర్ చేసిన వార్2 సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అవడంతో తారక్ కొంత కాలం పాటూ అన్నింటి నుంచి గ్యాప్ తీసుకున్నారు. ఇప్పుడు మళ్లీ అన్నింటినీ అధిగమించి, తన నెక్స్ట్ మూవీ షూటింగ్ లో జాయిన్ అయ్యారు తారక్. ఎన్టీఆర్ తన తర్వాతి సినిమా డ్రాగన్ ను కెజిఎఫ్, సలార్ ఫేమ్ ప్రశాంత్ నీల్ తో చేస్తున్న విషయం తెలిసిందే. జనవరి వరకు నో అప్డేట్స్ ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుండగా, లాస్ట్ వీక్ ఈ సినిమా షూటింగ్ ను చిత్ర యూనిట్ ఎలాంటి అనౌన్స్‌మెంట్ లేకుండానే తిరిగి మొదలుపెట్టినట్టు సమాచారం. అంతేకాదు, డ్రాగన్ కు సంబంధించి ఎలాంటి అప్డేట్స్ ను చిత్ర యూనిట్ వచ్చే ఏడాది జనవరి వరకు రిలీజ్ చేయడానికి రెడీగా లేదని సన్నిహిత వర్గాల నుంచి తెలుస్తోంది. భారీ నష్టాల్ని మిగిల్చిన వార్2 అటు ప్రశాంత్ నీల్, ఇటు ఎన్టీఆర్ ఇద్దరూ కూడా డ్రాగన్ ను భారీ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కించడంపైనే తమ దృష్టి పెట్టారని తెలుస్తోంది. ఈ సారి ఆడియన్స్ ను కచ్చితంగా మెప్పించేలా ఎన్టీఆర్ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారట. వార్2 సినిమా ఎన్టీఆర్ కెరీర్ కు భారీ నష్టాన్ని కలిగించడంతో పాటూ డిస్ట్రిబ్యూటర్లకు బాగా నష్టాలను మిగిల్చింది. డ్రాగన్ లో రిషబ్ శెట్టి గెస్ట్ రోల్ అందుకే ఈ సినిమా విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందు నుంచే తారక్ జాగ్రత్తపడుతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో మరికొన్ని సర్‌ప్రైజులు కూడా ఉంటాయని అంటున్నారు. డ్రాగన్ సినిమాలో కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి గెస్టు రోల్ లో కనిపించనున్నారని సమాచారం. ఈ విషయంపై మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేనప్పటికీ ఎన్టీఆర్ తో తనకున్న బాండింగ్ వల్ల రిషబ్ ఈ క్యారెక్టర్ ను చేయడానికి ఒప్పుకున్నారని తెలుస్తోంది. రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది.

# చూపు తిప్పనివ్వని అందాల స్టార్ కిడ్



బాలీవుడ్‌లో ప్రస్తుతం ఉన్న యంగ్ స్టార్స్‌లో ఎక్కువ శాతం స్టార్ కిడ్స్ అనడంలో సందేహం లేదు. ఇండస్ట్రీకి ప్రతి ఏడాది ఎంతో మంది స్టార్ కిడ్స్ పరిచయం అవుతూ ఉంటారు. అయితే స్టార్ బ్యాక్ గ్రౌండ్ ఉన్నంత మాత్రాన వారు ఇండస్ట్రీలో కొనసాగడం సాధ్యం కాదు. వారిలో ప్రతిభ, అందం, ఇంకా అణుకువ ఉంటేనే ఇండస్ట్రీలో ఉంటారు. ప్రతి ఏడాది ఎంట్రీ ఇచ్చిన స్టార్ కిడ్స్ లో దాదాపుగా సగం మంది ఇండస్ట్రీ బయటకు వెళ్లి పోతారు. అలా నెపో కిడ్ గా ఎంట్రీ ఇచ్చిన అనన్య పాండేను మొదట అంతా చాలా తక్కువ సమయంకే కనిపించకుండా పోతుందని అంతా భావించారు. కానీ తన ప్రతిభ చూపిస్తూ, అందాల ఆరబోత చేస్తూ, సోషల్ మీడియా ద్వారా, వెండి తెరపై తనదైన సత్తా చాటడం ద్వారా బాలీవుడ్‌లో మెల్ల మెల్లగా స్టార్ హీరోయిన్స్ స్థాయికి చేరుకునేందుకు గాను తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. కేసరి 2 తో వచ్చిన అనన్య పాండే ఆకట్టుకునే అందం ఉన్నప్పటికీ ఈ అమ్మడికి లక్ కలిసి రాలేదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి వరుస సినిమాలు చేయాలి అనుకున్న సమయంలోనే కరోనా వల్ల ఈమె ప్లాన్స్ రివర్స్ అయ్యాయి. అంతే కాకుండా ఇష్టం లేకుండా చేసిన లైగర్ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. విజయ్ దేవరకొండ హీరోగా పూరి దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ మిగిల్చింది. దాంతో కాస్త జాగ్రత్త పడ్డ ఈ అమ్మడు బాలీవుడ్‌లోనే సినిమాలు చేయడం మొదలు పెట్టింది. ఈ ఏడాది ఇప్పటికే కేసరి 2 సినిమాతో వచ్చిన అనన్య పాండే వచ్చే ఏడాది మరో రెండు మూడు సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అవకాశాలు ఉన్నాయి.

ఈ అమ్మడికి హిట్ లేకున్నా వరుస ఆఫర్లు రావడంకు కారణం ఈమె అందం అనడంలో సందేహం లేదు. రెగ్యులర్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం అందరికీ తెలిసిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో 26.5 మిలియన్‌ల ఫాలోవర్స్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 26.5 మిలియన్ ఫాలోవర్స్ ఉన్న ఈ అమ్మడు ఏ ఫోటో షేర్ చేసినా నిమిషాల్లో వైరల్ అవుతుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఎలాంటి డ్రెస్ వేసినా అనన్య పాండే చూపు తిప్పనివ్వదు.

## రవితేజ ఫ్యామిలీ నుంచి మరో హీరో..
# ‘మారెమ్మ’ గ్లింప్స్‌తో మాస్ ఎంట్రీ



టాలీవుడ్ ఇండస్ట్రీకి మరో స్టార్ వారసుడు పరిచయం కాబోతున్నాడు. మాస్ మహారాజా రవితేజ సోదరుడు, నటుడు రఘు తనయుడు మాధవ్ భూపతి రాజు ‘మారెమ్మ’ అనే చిత్రంతో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. సోమవారం మాధవ్ పుట్టినరోజు సందర్భంగా, చిత్ర బృందం ఈ సినిమాకు సంబంధించిన ఓ ప్రత్యేక గ్లింప్స్ వీడియోను విడుదల చేసి ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. విడుదలైన ఈ గ్లింప్స్‌లో మాధవ్ పూర్తి మాస్ అవతారంలో కనిపించి ఆకట్టుకున్నాడు. గుబురు గడ్డం, రగ్గడ్ లుక్‌తో లుంగీ కట్టుకొని నడుస్తున్న తీరు, అతని బాడీ లాంగ్వేజ్ చూస్తుంటే.. తొలి సినిమాతోనే బలమైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యాడని స్పష్టమవుతోంది. ఈ వీడియోతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. ముఖ్యంగా మాధవ్ స్క్రీన్ ప్రెజెన్స్, ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్స్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మాచర్ల నాగరాజు దర్శకత్వం వహిస్తున్న ‘మారెమ్మ’ చిత్రాన్ని మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్నారు. ఇది పూర్తిగా గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ ఎమోషనల్ డ్రామా అని చిత్ర యూనిట్ తెలిపింది. వాస్తవిక ఘటనల స్ఫూర్తితో, సహజమైన వాతావరణంలో ఈ సినిమాను చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాతలువెల్లడించారు. ఈ సినిమాలో మాధవ్ సరసన దీపా బాలు హీరోయిన్‌గా నటిస్తోంది. వికాస్ వశిష్ఠ, వినోద్ కుమార్, దయానంద్ రెడ్డి, రూపా లక్ష్మి వంటి నటులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ప్రశాంత్ విహారి సంగీతం సమకూరుస్తున్నారు.